మనం
మహబూబ్‌నగర్
వనపర్తి - గద్వాల్ - నాగర్‌కర్నూల్
ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు : 16

జిల్లా పోలీసులకు ఎస్పీ శిక్షణ



పాత నేరస్తుల వివరాల సేకరణపై శిక్షణ ఇస్తున్న వనపర్తి ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

2 లో

ప్రభుత్వ అభివృద్ధి పనులకు

ఇబ్బంది లేకుండా చూడండి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆల

- అడ్డాకల్ తహశీల్దార్‌కు ఎమ్మెల్యే సూచన
- నీటి బిల్లులపై కొద్దిసేపు రబస
- వారంలోగా వాటర్‌బిల్లులు వస్తాయి
- ఆటోమెటిక్ స్టాటర్లు రైతులు తొలగించాలి
- రూ.125ఇంటి విద్యుత్ కనెక్షన్
- ఎస్సీ , ఎస్టీలకు 50యూనిట్లకు ఫ్రీ
- ఉమ్మడి మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకల్ జనవరి 6,మనం న్యూస్ :

ప్రభుత్వ పనులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ముసాపేట, అడ్డాకల్ మండల తహశిల్దార్లకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు, సీసీ రోడ్లకు డ్రైనేజీలకు నిధులుమంజూరు అయినా ఇసుక కొరత లేకుండా చూసీ చూడనట్లు అధికారులు వ్యవహరించాలని, ఎవరైనా అక్రమంగా తరలిస్తే అట్టి వాహనాలు పట్టుకొని కేసు నమోదు చేయాలని సూచించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఆయనతో పాటు జెడ్పీటిసి వామన్‌గౌడ్, జిల్లా కోఆప్షన్ మహిమూద్ హాజరు కాగా ఎంపీపీ భగ్గి కమలమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సభలో కందూరు సర్పంచ్ నాగిరెడ్డి,గుడిబండ సర్పంచ్ రంగారెడ్డి, వేముల ఎంపిటిసి వెంకటయ్య ఇసుక కొరత వల్ల గ్రామాలలో ప్రభుత్వ పనులు కుంటుపడుతున్నాయని వాటి కోసం ఇసుక కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దానికి ఎమ్మెల్యే

మిగతా 2లో

రాష్ట్ర, దేశ స్థాయిలో జిల్లాకు

పేరు తీసుకురావాలి

క్రీడాకారులను సూచించిన మహబూబ్‌నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ కలెక్టర్

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి. జనవరి 6,మనం న్యూస్:

మహబూబ్‌నగర్ జిల్లాలోని దన్‌వాడ, సీసీ కుంట,మాగనూరు, హన్వాడ, నవాబ్‌పేటలోని కేజీబివిలలో క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయడం ప్రధాన ఉద్దేశం మీరందరూ శిక్షణలు కఠినంగా తీసుకుని రాష్ట్ర, దేశ స్థాయిలలో జిల్లాకు పేరు తీసుకునిరావాలని ప్రధాన ఉద్దేశంతో ఈ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందని

మిగతా 2లో

త్వరగతిన పెండింగ్ కేసుల

పరిష్కారం

ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి6, మనంన్యూస్:

ఫెండింగ్ కేసుల పరిష్కారంకోసం అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం కాన్పిరెన్స్ హల్ నందు నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన డిజిపి వీడియో కాన్ఫిరెన్స్‌లో కోర్టుకు సంబంధించిన సూచనలు, వివరాలను తెలియజేశారు. ఎస్సై, సీఐ ప్రతి కోర్టు కానిస్టేబుల్ నుండి తమ తమ పీఎస్‌ల వారిగా ఫెండిగ్ కేసుల విఫరాలను తెలుసుకున్నారు. 2012 సంవత్సరం కంటే ముందున్న ఫెండింగ్ కేసుల అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కోర్టులో

మిగతా 2లో

నేరెళ్ల బాధితులకు అండగా ఉంటాం

వివరాలు 3 లో

ఆలయ భూమి స్వాహాకు కుట్ర

వివరాలు 12 లో

రైతు విశ్రాంతి భవనంలో డీఎంఓ కార్యాలయం

వివరాలు 4 లో

ప్రధానోపాధ్యాయుడు

సస్పెండ్

నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీదర్

డీఈఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



డీఈవో కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి6, మనంన్యూస్:

నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని తెలకపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఇ.శ్రీదర్ తెలిపారు. శనివారం ఆయన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తిరిగి చూసి, హాజరు పట్టికను పరిశీలించి, విద్యాశాఖకు సంబంధించిన పలు విషయాలపై

మిగతా 2లో

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీదర్

(మొదటి పేజీ తరువాయి)..

జిల్లా విద్యాశాఖ అధికారితో మాట్లాడి సూచనలు చేశారు. ఈ సంధ ర్భంగా పత్రికల వారితో మాట్లాడుతూ తెలకపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పూర్తి అదనపు బాధ్య తలు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డిపై తనకు ఫిర్యాదులు అందిన నేప థ్యంలో రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో ఆయన ఖర్చులకు సంబంధించి సరియైన పద్ధతులు పాటించక అక్ర మాలకు పాల్పడినట్లు ఆధారాలను బట్టి తెలిసిందన్నారు. వీటిని పరి గణణలోకి తీసుకొని అతనిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

పరీక్షలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు..

పదవతరగతి విద్యార్థులకు ప్రతి పాఠశాలలో నిర్వహించిన 4 పరీక్షల లో వారికి వచ్చిన గ్రేడింగ్‌లను బట్టి ఎంత మంది పిల్లలు ఏ గ్రేడ్‌లో ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారన్న వివరాలు సేకరించి వారిని వచ్చే పరీక్షలలో మరింత మెరుగైన గ్రేడ్‌లు సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు తీసుకున్నప్పుడే మరి వెనకబడి ఉన్న వారికి మరింత దృష్టి కేంద్రీకరించి ప్రత్యేక తరగతులు నిర్వహించే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకై 4నియోజక వర్గాలకు నలుగురు ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని వెల్లడించారు. వీరికి మిగతా విద్యార్థులతో పాటు మంచి ఫలితాలు సాధించేలా ప్రేరణ తరగతులను శుక్రవారం నుండి నిర్వహిస్తున్నా మని తెలిపారు.దీనిలో భాగంగా ఈ నెల 5న కొల్లాపూర్‌లో, కొల్లా పూర్, పెంట్లవల్లి విద్యార్థులకు విద్యాప్రేరణ సదస్సులు నిర్వహిం చామని దీనికి సైకాలజిస్టు డా।। లక్ష్మణ్ ద్వారా విద్యార్థులకు పలు విధాలుగా ప్రేరణ కల్గించడం జరిగిందన్నారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అల్పాహారం, స్నాక్స్ ఇవ్వడానికి ఆయా పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థులతో ఏర్పాటు చేయించడానికి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. వారు చేసే దాని తో పాటు ప్రభుత్వ పరంగా సాధ్యమయ్యే అంశాలను కూడా పరిశీ లిస్తున్నామన్నారు.కొన్ని పాఠశాలలో ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు, అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విద్యార్థులకు రీడింగ్ మెటీరియల్ అందించడానికి విద్యాశాఖ కమీషనర్‌ను కోరగా వారు అందుకు అనుకూలంగా స్పందించారని తెలిపారు. గత సంవ త్సరం కంటే ఈ సంవత్సరం మరింత మెరుగైనా ఫలితాలు సాధిం చడానికి ఈ రెండు నెలలు పాఠశాలలో తరచుగా తనిఖీలు చేసి ఉపా. ధ్యాయులు,విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయడానికి పర్యట నలు చేయనున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో బయోమెట్రిక్ విధానం ద్వారా హాజర్‌ను నమోదు చేయిస్తున్నామని దీని ద్వారానే వేతనాలు, అనుసంధానం చేస్తున్నామన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వచ్చే సంవత్సరం నుండి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయుటకు విద్యాశాఖ కమీషనర్ మాట్లా డటం జరిగిందన్నారు. అందుకు వారు పరిశీలిస్తున్నామని అదేవి ధంగా జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ బయో మెట్రిక్ విధానాన్ని అమలు చేయబోతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, శిక్షణా గ్రూప్-1 అధికారిని ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసులకు ఎస్పీ శిక్షణ

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి6, మనంన్యూస్ః పాత నేరస్తుల వివరాల సేకరణపై జిల్లా పోలీసులకు శిక్షణ తరగతులను శనివారం పట్టణంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించినట్లు ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. నేరస్తుల కదలికలపై పోలీసులు టీఎస్‌సీఓపీ అనే యాప్ ద్వారా నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. పాత నేరస్తులు, నేరాలకు అలవాటు పడిన వారు, వారిపై తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నిఘా కోసం నేరస్తుల వారి వివరాలను, ఫోన్ నెంబర్లను, బంధువుల వివరాలను, సాంకేతిక పరమైన వివరాలను సేకరణకై టీఎస్‌సీఓపీ యాప్ ద్వారా జిల్లా పోలీసులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె వివరించారు. నేరాలను కట్టడి చేయడానికి నేరస్తులను వెంటనే గుర్తించి కేసులను చేయించడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీసులు ఏర్పాటు చేశారని ఆ యాప్ ద్వారా జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో పాత నేరస్తులు, దొంగలు, రౌడీషటర్లు, హత్యాయత్నం కేసుల్లోని నేరస్తులను, వారి బంధువుల వివరాలను సేకరించి ఈ యాప్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కొత్తకోట సీఐ సోమనారాయణ, స్పెషల్ బ్రాంచి సురేందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అభివృద్ధి పనులకు

ఇబ్బంది లేకుండా చూడండి

(మొదటి పేజీ తరువాయి)..

సమాధానం ఇస్తూ మండలంలోవిఆర్‌వోలతో పంచాయతీ కార్యదర్శికి వారి ద్వారా అనుమతులు ఇచ్చి వాటిపై పర్యవేక్షణ చేయాలని అడ్డాకల్, మూసాపేట తహశిల్దార్లకు సూచించారు. మండలంలో కొన్ని గ్రామాలకు ఆనుకొని వాగులు ఉన్నా ఇసుక లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అట్టి సమస్యలు చూడాలని కోరారు. మొరం , మట్టి తరలించాలన్నా మైనింగ్ అధికారులు ఫర్మీషన్ ఇవ్వాలని , ఇసుక తరలించాలన్నా మాకు ఫర్మీషన్ ఇవ్వడానికి వీలు లేదని అడ్డాకల్ తహశిల్దార్ క ళ్యాణి ఎమ్మెల్యేకు విన్నవించారు. మిషన్‌భగీరథ పనులు పూర్తి గావించేందుకు గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సహకరించాలని మిషన్‌భగీరథ పనులు పూర్తి అయితే రాబోయే ఎండకాలంలో తాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు. మార్చ్ 31వరకు మిషన్‌భగీరథ ట్యాంక్‌లకు సంబంధించి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోరారు. గత మండల సమావేశంలో గ్రామాలలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసిన విషయంపై బిల్లులు , అద్దెకు తీసుకున్న బోర్లు గురించి చర్చించి ఇంత వరకు 2సంవత్సరాలు కావస్తున్నా వాటర్‌బోర్ లీజు బిల్లులు అద్దెట్రాక్టర్ల బిల్లులు రాలేదని , దానిపై సర్పంచ్, ప్రజలు వాగ్వివాదానికి దిగారు. గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే రావడంతో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఎమ్మెల్యే ఆల స్పందిస్తూ సంబంధిత జిల్లా అధికారి ఎస్ఈకి సమావేశంలోనే ఫోన్‌లో మాట్లాడి వారం రోజుల్లో వాటర్ బిల్లులు చెల్లిస్తామని సభలో హామీ ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దీనితో గ్రామాల సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేశారు. 24గంటల కరెంట్ దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందించిందని, రైతులు ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించి విద్యుత్‌ను ఆదా చేయాలని, మండల భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయే పరిస్తితి ఏర్పడుతుందని దానికి అధికారులు సహకరించాలని కోరారు. దీనిలో భాగంగా విద్యుత్ ఏడి తార్యానాయక్ మాట్లాడుతూ అడ్డాకల్ మూసాపేట మండలాలకు స్టాక్ లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రజలకు గృహనిర్మాణాలకు ఉచితంగా కరెంట్ సరఫరా చేస్తామని, డీడీలు రూ.120లతో డిడి కట్టిన వారికే వర్తిస్తుందన్నారు. అంతేకాకుండా 50యూనిట్లకు మించకుండా విద్యుత్‌ను వాడుకోవాలని, ఆపై వాడితే బిల్లులు పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. విద్యాశాఖపై ఎంఈవో నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రెండుజతల బట్టలు, పుస్తకాలు సరఫరా చేశామని, సన్నబియ్యం బోజనం అందిస్తున్నామని, పాఠశాల మౌళిక వసతులు విద్యార్థులకు ఉపాధ్యాయుల కొరత విషయంపై ప్రతిపాదనలు పంపించామన్నారు. అంగన్‌వాడీలకు రూంలు పాఠశాలలోనే కేటాయించామన్నారు. పాఠశాలలకు కంపౌండ్ నిధులు మంజూరు అయ్యాయని , దీనికి సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పట్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు మద్దూర్ జితేందర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, వెంకటయ్య, ఐజీఏఈ జయరాం, సర్పంచ్‌లు నాగిరెడ్డి, కల్పన, రంగారెడ్డి, రఘు, ఏవో శ్రీనివాసులు, ఎండివో నర్సింగారావు, ఈవోఆర్డి ప్రభాకర్, సెక్రటరీ జయవర్దన్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్‌షఫీ అహ్మద్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర, దేశ స్థాయిలో జిల్లాకు పేరు తీసుకరావాలి

(మొదటి పేజీ తరువాయి)..

మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ మైదానంలో క్రీడా అకాడమీ చాంపియన్‌షిప్‌లో మార్చ్ పాస్ట్ గౌరవ వందనం తీసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ దన్‌వాడ, సిసి కుంట, మాగనూరు, హన్వాడ, నవాబ్‌పేటలోని కేజీబివిలలో 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదివే విద్యార్థినీలు, 30మీటర్లు, 100మీటర్లు, 200మీటర్లు , 800మీటర్లు , 6,10సెటిల్ రన్, స్టాండ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసన్ బాల్‌త్రో, ప్లెక్సిబులిటి వివిధ అంశాలపై పోటీలు ప్రతి గ్రూప్‌కు 25మంది పాల్గొంటారని,మీరు నేర్చుకున్న వివిధ క్రీడలను ప్రదర్శించి మొదటి స్థానంలో నిలువాలని, కేజీబివి అకాడమీకి 30లక్షల రూపాయలు కేటాయించి క్రీడలు అభివృద్ధికి మీలో ఉన్న క్రీడ ప్రతిభను వెలికి తీయాలనేప్రధాన ఉద్దేశంతో ఇది ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియోషన్ జనరల్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ బాలుర అకాడమీ ఏర్పాటు చేయాలని సూచించినందున, కేజీబివిలో ప్రారంభించిన క్రీడ అకాడమీ అనుకున్న ఫలితాలు అందిన తర్వాత బాలుర అకాడమీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. క్రీడలలో రాణించిన వారికి ఉన్నత చదువులు, ఉద్యోగాలలో 2శాతం రిజర్వేషన్ ఉంటుందని, క్రీడా అకాడమీలో ఉన్న విద్యార్థినులకు ప్రత్యేక మెను పెట్టేవిధంగా ఆదేశాలు జారీచేస్తామన్నారు. రానున్న రాష్ట్రస్థాయి ఇతర పోటీలలో మనం జిల్లాకు మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా మీరందరూ సాధన చేసి ముందుకుపోవాలని ఆయన అన్నారు. శిక్షణను మనుషపెట్టి నేర్చుకోవానలి అప్పుడే విజయం తానంతట అదే మన వద్దకు చేరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమిరె డ్డి, జిల్లా క్రీడలఅధికారిణి సత్యవాణి, జిల్లా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ చెన్న వీరయ్య, కేజీబివి స్పెషల్ అధికారిణి ఆస్రాఖాద్రి, కేజీబివి స్పెషల్ అధికారులు, కోచ్‌లు, పిఈటీలు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పెండింగ్ కేసుల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)..

పోలీస్ డిపార్ట్‌మెంట్ తరుపున ఏమైనా ఫెండింగ్ కేసులలో సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇక్కడ నేరం చేసి కోర్టుకు హాజరు కాకుండా వేరే రాష్ట్రాల వ్యక్తులను త్వరగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు నమోదైనా కేసులలో నాన్‌గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీస్ అధికారులతో చర్చించారు. ఆస్తికి సంబంధించిన కేసులో అన్ని విధాలుగా నేరస్తుల ఆచూకి గురించి ప్రయత్నించి కేసును త్వరితగతిన శోధించాలని,ఆస్తి రికవరీ చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. నేరాల నియంత్రణకై పూర్తి స్థాయిలో పోలీస్ గస్తీ, నిఘా వ్యవస్థను పరిష్టం చేయాలని సూచించారు. పాతనేరస్థులు సస్పెక్టు, కేడీలు, రౌడీలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ వ్యవస్థ ప్రజల రక్షణకై ముందుండాలని ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులకు సూచించారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు ధర్యాప్తు చేధనకు దోహదపడే సిసి కెమెరాలను విరివిగా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఫెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే రిప్లై ఇవ్వాలని సూచించారు. గ్రామాలకు నిర్ణయించిన విపిఓ(గ్రామ పోలీస్ అధికారి) క్రమం తప్పకుండా గ్రామాన్ని సందర్శించాలని సూచించారు. నాన్‌బెయిలబుల్ వారెంటీ ఎక్జ్యూక్యూటీవ్ చేయాలని తెలిపారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రతి దరఖాస్తులను, ఎఫ్ఆర్‌లను పార్ట్-1, పార్ట్-2, రిమాండ్ సిడి, చార్జ్‌సీట్, కోర్టు డిస్పోజల్ ఆన్‌లైన్‌లో ప్రతిరోజు ఎంటర్ చేయాలని ఆదేశించారు. ఈ విధంగా చేయడం ద్వారా నేరస్థులు ఏ రాష్ట్రంలో నేరం చేసిన తర్వాత త్వరగా దొరకిపోతాడన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీలు ఎల్‌సి నాయక్, రవికుమార్, సీఐలు,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

నేరెళ్ల బాధితులకు అండగా ఉంటాం

- ఎస్సీని సీఎం చేస్తానన్న కేసీఆర్ ఎస్సీలపై దాడులు చేయిస్తున్నాడు
- ఎస్పీ విశ్వజిత్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి
- మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి
- ఓయూ జేఏసీ ఛైర్మన్ కల్వకుర్తి ఆంజనేయులు


పాదయాత్రలో పాల్గొన్న ఆంజనేయులు, కోదండరాం, నాయకులు

కల్వకుర్తి, జనవరి06, మనంన్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం సాగిస్తున్నానని ఉద్యమ సమయంలో ప్రగల్భాలు పలుకుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మొదటి సీఎం దళితుడే అవుతాడని నమ్మబలికిన టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో దళితులు జీవించకుండా చేసేలా కుట్ర చేస్తున్నాడని ఓయూ జేఏసీ చైర్మన్ కల్వకుర్తి ఆంజనేయులు తెలిపారు. సిద్దిపేట నుంచి అఖిల పక్షం ఆద్వర్యంలో ప్రారంభమైన పాదయాత్ర నేరేళ్లకు శనివారం సాయంత్రం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకే ఇసుక దందాకు ఆజ్యం పోస్తూ, అక్రమ ఇసుక దందాను అడ్డుకునే ప్రయత్నం చేసిన దళితలపై దాడులు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసులు నమోదు చేసి, అక్రమ ఇసుక దందాను అడ్డుకునే ప్రయత్నం చేసిన వారిపైనే కేసులు నమోదు చేసి, చితక బాదారని ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నేరెళ్లకు చెందిన వారిపై దాడికి పాల్పడి, చట్టానికి విరుద్దంగా పాల్పడిన ఎస్పీ విశ్వజిత్‌ను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆంజనేయులు డిమాండ్ చేశారు. అక్రమ ఇసుక దందాకు వత్తాసు పలుకుతూ అక్రమ దారులకు అండగా నిలిచిన మంత్రి కేటీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆంజనేయులు డిమాండ్ చేశారు. పాదయాత్రలో జేఏసీ చైర్మన్ కోదండరాం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, ఓయూ జేఏసీ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణాలు పరిశుభ్రంగా ఉంచేది..

పారిశుధ్య కార్మికులే : ఎంపిడిఓ

- ఘనంగా కామాటి చిట్టి నాగేంద్రం పదవీ విరమణ
- జిపితో మూడు తరాల అనుబంధం


చిట్టి నాగేంద్రంను సన్మానిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు

అలంపూర్, జనవరి 06, మనం. న్యూస్ : ఎన్నో శ్రమలకు ఓర్చి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేది పారిశుధ్య కార్మికులేనని(కామాటిలు) వీరి శ్రమ వెల కట్టలేనిదని ఎంపిడిఓ మల్లికార్జున్, సర్పంచు పి. జయరాముడు, ఎంఇఓ అశోక్ కుమార్‌లు తెలిపారు. పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కామాటిగా పని చేసి పదవీ విరమణ పొందిన చిట్టి నాగేంద్రంకు శనివారం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికులే గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతారని అన్నారు. చాలీ చాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురౌతూ.. వీధులు, డ్రెయినేజీ కాల్వలు శుభ్రం చేయడం ఎంతో విలువైన సేవ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలునిర్వహిస్తున్నాయని, పారిశుధ్య కార్మికులు మాత్రం ప్రతి రోజూ స్వచ్ఛ భారత్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి వీరికి కడుపునిండ అన్నం లభించేలా న్యాయం చేయాలని కోరారు. దినసరి సిబ్బందిగా పని చేసే పారిశుధ్య కార్మికులు అలంపూర్‌లో 14 మంది ఉన్నట్లు గుర్తు చేశారు. వీరి వేతనాల కోసం ప్రతి నెల రూ. 1.20ల క్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. చిట్టి నాగేంద్రం 25 సంవత్సరాలుగా పట్టణంలో పారిశుధ్య కార్మికునిగా సేవలు అందించారని గుర్తు చేశారు. గ్రామ పంచాయతీతో వీరి కుటుంబానికి ఉన్న మూడు తరాల అనుబంధం నేటితో ముగిసిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఏ స్థాయిలో పని చేసిన ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. చిట్టి నాగేంద్రం శేషజీవితం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యంగా గడపాలని కోరారు. మొదటి సారి పారిశుధ్య కార్మికుని పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగ నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచు, ఎంపిడిఓ, ఎంఇఓ, ఇఓఆర్డీ రమణారావు, సూపరింటెండెంట్ జానకమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది, బంధుమిత్రులు చిట్టి నాగేంద్రం దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కష్టజీవి పారిశుధ్య కార్మికునికి నిజమైన సత్కారం లభించింది. కార్యక్రమంలో మాల మహానాడు శ్రీనివాసులు, ఏఇ నాగేంద్రం, వార్డు మెంబర్ నాగరాజు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది కవిత, అశోక్, శ్రీధర్, టిఆర్ఎస్ నాయకులు ధర్మరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది వెంకటేశ్వర్లు, మరియమ్మ, తిరుపాలు, శ్రీనువాసులు, మజీద్, రామాంజనేయులు, లక్ష్మణ్, రంగముని, శేఖర్, నాగశేషమ్మ, వెంకటేశ్వర్లు, తిరుపాలు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లబంగారం దొంగలను అరెస్టు చేయాలని గ్రామస్తుల ఆందోళన


మంగనూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

బిజినేపల్లి, జనవరి06, మనంన్యూస్: నల్లబంగారాన్ని ఎత్తుకెళ్ళిన దొంగలను అరెస్టు చేయాలంటూ మ ంగనూరు గ్రామ ప్రజలు శనివారం ఆందోళన చేశారు. దీంతో బస్సులు, లారీలు నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు. గ్రామంలోని ఊరచెరువు శిఖం భూమిని కొందరు అక్రమార్కులు అమ్ముకోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంధర్భంగా శనివారం ఉదయం మంగనూరు బస్టాండ్ చౌరస్తాలో బైఠాయించి ఆందోళన చేశారు. చెరువులోని నల్లమట్టిని ప్రతిమ కంపెనికి తప్పుడు రికార్డులు సృష్టించి అమ్ముకున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ సంతకాన్ని పోర్జరీ చేసి గ్రామ సభ ద్వారా తీర్మాణం చేసి చెరువులోని శిఖం భూమిని రూ.40 లక్షలకు విక్రయించారనీ నిరసనలో తెలిపారు. ముందస్తుగా రూ.10 లక్షలు తెచ్చుకున్నారనీ వెల్లడించారు. గ్రామంలో పెద్దచెరువు లోని నల్లమట్టిని కనురెప్పపాటులో ఎవ్వరికి తెలియకుండా, గ్రామంలోని వార్డు సభ్యులకు సమాచారం లేకుండా సర్పంచ్ పోర్జరీ సంతకంతో కంపెనీకి తాకట్టు పెట్టారనీ ఆందోళన చేశారు. నల్లమట్టిని అక్రమంగా అమ్ముకున్న దొంగలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ క్రమంలో ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక ఎస్సై కథనం ప్రకారం అందోళనను చేయకుండా సీఐ సమక్షంలో పరిష్కరించుకునేందుకు వెసలుబాటును కల్పించారు. అనంతరం ఆందోళనను విరమించారు. ఆందోళన కార్యక్రమంలో వేముల శ్రీనివాసులు, జాదం నాగయ్య, శ్రీనివాసులు, చౌకుల బాబు, టి. బాలస్వామి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ దొంగలు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



వనపర్తి మనం ప్రతినిధి,జనవరి6,మనంన్యూస్: విచ్చలవిడిగా దొంగతనాలకు పాల్పడుతున్న ఈ ఫోటోలోని వ్యక్తులు ఎవ్వరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వనపర్తి జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని కోరారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ ఖలీల్(29), శివ ఆలియాస్ జబ్బార్(27), మహ్మద్ సర్వర్(29) ఈ వ్యక్తులు గత కొంత కాలంగా ముఖ్యమైన పట్టణాలలో దొంగతనాలకు అనుకూలమైన తాళం వేసిన ఇండ్లను గుర్తించి పగలంతా రెక్కి నిర్వహించి రాత్రి వేళలో దొంతనాలకు పాల్పడుతున్నారని ఆమె చెప్పారు. జిల్లాలోని ముఖ్యమైన పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో అయిన ఈ వ్యక్తులను గుర్తించిన వారు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి పోలీసులకు సహాకరించాలని ఆమె కోరారు. ఈ వ్యక్తులు కనబడితే వనపర్తి సీఐ 9440795721, కొత్తకోట సీఐ 9440795726, ఆత్మకూరు సీఐ 9440795737, పోలీస్ కంట్రోల్ వనపర్తి 08545-233331, 231100లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆమె కోరారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

పలువురు నేతల సంతాపం


మృతుని కుటుంబానికి నివాళు అర్పిస్తున్న భీరం హర్షవర్ధన్‌రెడ్డి

చిన్నంబావి,జనవరి6,మనంన్యూస్: మండల పరిధిలోని బెక్కెం గ్రామానికి చెందిన ఉప్పరి అల్లం విష్ణు(25) విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల ప్రకారంగా ఇంటి ముందు కరెంటు మోటారు వైర్లు తగలడంతో షాట్ సర్య్యూకట్ కారణంగా మృతి చెందాడని తెలిపారు. మృతుడు తెలుగుదేశం పార్టీ నాయకుడు కావడం విశేషం. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తల్లి కన్నీరుమున్నీరు కావడంతో చుట్టు ప్రక్కల ప్రజలు క్షలించిపోయారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తే జీవనోపాధి ఉంటుందన్నారు. విషయం తెలుసుకున్న జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు రాములు, నియోజకవర్గ ఇంఛార్జీ డాక్టర్ పగిడాల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు సుధాకర్‌నాయుడు మృతుడికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని పార్టీ సభ్యత్వం ఉండడంతో ఇన్సురెన్స్ రూ.2లక్షలు పరిహారం అందే విధంగా కృషి చేస్తామన్నారు.

సంతాపం తెలిపిన వారిలో మండల కార్యదర్శి అసునోద్దీన్, గ్రామ అధ్యక్షుడు రమేష్, నాయకులు ఓమేష్, డబ్బా కృష్ణయ్య, వెంకటస్వామి, కృష్ణయ్య, రాములు ఉన్నారు. తదుపరి కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ భీరం హర్షవర్ధన్‌రెడ్డి మృతదేహానికి నివాళు అర్పించి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, రవి, రాజురెడ్డి, శేఖర్‌యాదవ్, సాగర్, చంద్రయ్య, వినోద్ తదితరులు ఉన్నారు. టీఆర్ఎస్ నాయకులు దగ్గరుండి అంత్యక్రీయలను పూర్తి చేయించారు.

పోలీసుల అనుమతి తప్పనిసరి

- **ఎలాంటి సభలు, సమావేశాలు, ధర్నాలు రాస్తారోకోలకు అయినా సీఐ వెల్దండ**

వంగూరు (మనంన్యూస్)జనవరి 06 : మండలంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ధర్నాలు , రాస్తారోకోలను అయినా పోలీసుల అనుమతి తప్పని సరని వెల్దండ సీఐ తెలిపారు. ఏవైనా ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందుగా డీఎస్పి నుండి ముందస్తు అనుమతి పొందవలెనని కోరారు. అనుమతి లేని ఎలాంటి కార్యక్రమమైన నేరంగా పరిగణించబడుతుందని, చట్టప్ర కారం చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. చట్టాన్ని గౌరవించి పోలీసులకు సహకరించి చట్టపరిధిలో నడుచుకోవాలని తెలిపారు.

రేపు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

తెలకపల్లి, జనవరి06, మనంన్యూస్ః మండల కేంద్రంలోని ఆజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాష స్మారక జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఈ నెల 8 నుండి ప్రారంభమవుతున్నట్లు యూత్ నిర్వాహకులు లక్ష్మణ్, ఆష్యా ఆజాద్, శివ, శ్రీనులు శనివారం తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే టీమ్‌లు ఈ నెల 7 లోగా ఎంట్రీ ఫీజ్ రూ. 700లను కట్టి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ఇతర వివరాల కొరకు సెల్ నంబర్ 9603892553,7036881021లను సంప్రదించాలని తెలిపారు.

ఎంఎస్‌ఆర్‌ఎసీ మండల కమిటీ ఏర్పాటు

శ్రీరంగాపురం, జనవరి 6, మనం న్యూస్ః శ్రీరంగాపురం మండల కేంద్రంలో శనివారం వనపర్తి జిల్లా ఎంఎస్‌ఆర్‌ఎసీ ప్రధాన కార్యదర్శి మహ్మద్‌ఖాజ ఆధ్వర్యంలో మండల ఎంఎస్‌ఆర్‌ఎసీ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎంఎ అలీమ్ (అతీఫ్ అలీమ్), ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఖాజమైనోద్దీన్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఖయ్యుం, సహాయ కార్యదర్శిగా యం.డి మోహిద్, సహాయ కార్యదర్శి సల్లాహుద్దీన్, ట్రెజరరీ యం.డి ఆరీఫ్, సభ్యులుగా యం.డి జియా, యం.డి షబ్బీర్, సయ్యద్ ముహీద్, ఎం.డి రఫీక్, యం.డి హకీమ్, యం.డి ఫయాజ్, యం.డి లాయాకత్, యం.డి మజీద్, యం.డి హవేజ్, యం.డి అస్లామ్, రషీధాకైసాభీ, అల్లాభీ, మైబీ, ఫాతిమా, సయ్యాభీ తదితరు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని జిల్లా ఎంఎస్‌ఆర్‌ఎసీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజ, ట్రెజరీ అబ్దుల్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు.

నేడు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రారంభించనున్న నాగం తిరుపతిరెడ్డి

పెద్దమందడి, జనవరి 6, మనం న్యూస్ః మండల పరిధిలోని మొజర్ల గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రీకెట్ టోర్నమెంట్‌ను ఆదివారం వనపర్తి జిల్లా నాయకులు నాగం తిరుపతిరెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేయనున్నట్లు నిర్వహకులు నారేష్, సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీకెట్ టోర్నమెంట్‌లో రెండు పూటల భోజన కార్యక్రమాన్ని క్రీడాకారులకు నిర్వహిస్తున్నామని తెలిపారను.

రేపు తాలుకా స్థాయి క్రీకెట్ పోటీలు

గోపాల్‌పేట,జనవరి6,మనంన్యూస్ః తెలంగాణ అమరవీరుల స్మారకార్థం తాలుక స్థాయి క్రీకెట్ టోర్నమెంట్‌ను గోపాల్‌పేట మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు టీఆర్ ఎస్‌వీ రాష్ట్ర నాయకులు, ఆర్గనైజర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 8,9,10,11,12 తేదీలలో ఈ క్రీకెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి స్మారకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీలలో పాల్గొనే జట్లు నమోదు చేసుకునేందుకు చివరి తేది ఈనెల 7 అని, ఎంట్రీ ఫీజు రూ500 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. తాలుక స్థాయి క్రీకెట్ పోటీలకు ఆర్గనైజర్లుగా శేఖర్, తిరుపతి, నాగరాజులు వ్యవహరిస్తారని చెప్పారు.

రైతు విశ్రాంతి భవనంలో డీఎంఓ కార్యాలయం

- **పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న రైతులు**



రైతు విశ్రాంతి భవనంలో డీఎంఓ కార్యాలయం



రైతు విశ్రాంతి భవనాన్ని ప్రారంభోత్సవ శిలాఫలకం

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ః వనపర్తి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల కోసం నిర్మించిన రైతు విశ్రాంతి భవనంలో డీఎంఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. రైతులు మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకు వచ్చిన తరువాత గిట్టుబాటు ధర వచ్చే వరకు మార్కెట్‌లోనే ధాన్యంతో ఉంటారు. మార్కెట్‌కు వచ్చిన రైతుల కోసం రైతు విశ్రాంతి భవనాన్ని ఏర్పాటు చేశారు. కానీ అధికారులు రైతుల గురించి పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16.8.1998లో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్న వై.ఎల్లారెడ్డి రైతు విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. అప్పటి నుండి రైతుల కోసం వాడుకుంటున్న ఈ భవనాన్ని తెలంగాణ ప్రభుత్వం నూతన జిల్లాలను ఏర్పాటు చేసిన తరువాత ఆ విశ్రాంతి భవనంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లాలు ఏర్పాటు అయ్యాకా ప్రభుత్వ భవనాలు లేక చాలా కార్యాలయాలు ప్రయివేట్ అద్దె భవనాలలో ఏర్పాటు చేశారు. కానీ డీఎంఓ కార్యాలయానికి ప్రభుత్వం భవనాన్ని ఏర్పాటు చేయకపోవడంతో అధికారులు తాత్కలికంగా రైతు విశ్రాంతి భవనంలో డీఎంఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మార్కెట్‌కు వచ్చిన రైతులు అలసట తీర్చుకోవడానికి, రాత్రి సమయాల్లో నిద్ర పోవడానికి రైతు విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగపడుతుంది. శుక్రవారం నాడు రైతులు వేరుశనగకు గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కడంతో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు. అందులో భాగంగానే రైతు విశ్రాంతి భవనాన్ని కూడా రైతులకు అప్పజెప్పాలని పట్టుబట్టడంతో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి లక్ష్మయ్య వారం రోజుల్లో డీఎంఓ కార్యాలయాన్ని ఖాళీ చేయించి ఆ భవనాన్ని రైతులకు అప్పజెపుతామని హామి ఇచ్చారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే రైతు విశ్రాంతి భవనాన్ని రైతులకు అప్పజెప్పాలని రైతులు కోరుతున్నారు.

ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

తెలకపల్లి, జనవరి06, మనంన్యూస్ః మనంన్యూస్ మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో ఎంజేఆర్ ట్రస్టు శనివారం నిర్వహించిన గ్రామ స్థాయి రంగవల్లిక పోటీలు అందరిని అలరించాయి. మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొని రంగురంగులతో ముగ్గులు వేశారు. మార్కెట్ ప్రాంగణమంతా రంగులతో నిండిపోయింది.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ నిర్మలమ్మ, భాగ్యమ్మ, విజయలక్ష్మి, నర్మద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ మహిళలు ఆసక్తిని పెంచేందుకు ఈ పోటీలు తోడ్పడుతాయన్నారు. ఇందులో విజేతలైనా కవిత, జ్యోత్స్న,సరితలు మండల స్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ కార్యదర్శి ఆర్.కృష్ణయ్య,పట్టణాధ్యక్షులు సత్యనారాయణ, టీఆర్‌ఎస్‌వి మండల ఇన్‌చార్జి స్టాలిన్, నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



రంగు రంగు ముగ్గులను వేస్తున్న మహిళలు

యువకులు క్రీడల్లో రాణించాలి

ప్రణాళక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



యువకులకు క్రీకెట్ కిట్టును పంపిణీ చేస్తున్న నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, జనవరి 6, మనం న్యూస్ః యువకులు అన్ని రంగాలతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాస గృహంలో గోపాల్‌పేట మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన యువకులకు క్రీకెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు చదువు, క్రీడలు, ఉపాధి అవకాశాల్లో ముందుండాలని వారికి ప్రభుత్వం సహాయ సహాకారాలు అందిస్తుందని చెప్పారు. గ్రామాల్లో యువకులు కీలకపాత్ర పోషించి ప్రజలను చైతన్యం చేయాల్సిన బాద్యత మీపై ఉందని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులు, యువకుల కోసం ప్రత్యేక శ్రద్ద పెట్టిందని యువకులు తప్పుడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు గట్టుయాదవ్, వాకిటిశ్రీధర్, యోగానందరెడ్డి, శ్రీధర్‌గౌడ్, బంకల రవీందర్, శ్రావణ్‌కుమార్, యాదగిరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారంకై టీమాస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు

అమరచింత, జనవరి 6, మనం న్యూస్ః సామాజిక ఆర్థిక ప్రజాసమస్యలపై టీమాస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామని టీమాస్ నాయకులు గోపి, అజయ్, వెంకటేష్‌లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు కొనసాగిస్తుందని వారు తెలిపారు. శనివారం అమరచింత మండలంలోని నాగల్‌కడమూరు, మిట్టానం దిమల్ల గ్రామాలలో పర్యటించి ప్రజాసమస్యలపై సర్వేలు, కమిటీలను వేయడం జరిగిందని తెలిపారు. నాగల్‌కడమూరులో అజయ్, రాంచందర్, మిట్టానం దిమల్లలో గోపి, రమేష్, అలాగే అమరచింతలో వెంకటేష్, రాఘువేందర్‌ల ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన ఆరోపించారు. ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం టీమాస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని వారు తెలిపారు.

మఖ్తల్ లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలి

మఖ్తల్ జనవరి 6,మనం న్యూస్ః మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయలని కోరుతూ రేపటి నుంచి తలపెట్టిన రిలే నిరహార దీక్షలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ కోరారున. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు ఇతర విద్యాసంస్థల్లో రిలే నిరహార దీక్షలకు మద్దతు పలకాలని కోరారు. మఖ్తల్ నియోజకవర్గం ఏర్పడి దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేకపోవడం బాదకరమన్నారు. ఇప్పటికైనా వచ్చే విద్యాసంస్థరంలోగా కాలేజీని ఏర్పాటు చేసి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి గంధం కళ్యాణ్

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి 6, మనం న్యూస్‌: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి గంధం కళ్యాణ్ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అక్కడ భోజనం వంటకాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఆనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాలలో విద్యార్థులు చదువుకోవడానికి గదులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. చెట్ల కింద కూర్చోన్ని చదువులు చెప్పే పరిస్థితి వచ్చిందని, విద్యార్థులకు మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులకు తలుపులు కిటికిలు లేవని, త్రాగడానికి మంచినీళ్లు లేక విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని అన్నారు. జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేకంగా వంటగదులు లేవని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, విద్యారంగాన్ని గాలికి వదిలేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్, మహేష్, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

అర్హులైన చేనేత రుణమాఫీదారుల ప్రకటన

ఖాతదారులందరూ ఆధార్‌లింకు తప్పనిసరి

ఆంధ్రబ్యాంకు మేనేజర్ సాకేత్‌కుమార్

అమరచింత,జనవరి 6, మనం న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకై ప్రకటించిన చేనేతకు చేయూత భాగంలో అర్హులైన చేనేత కార్మికుల రుణమాఫీదారుల లీస్టును ఎట్టకేళకు ఆంధ్రబ్యాంకు మేనేజర్ సాకేత్ కుమార్ ప్రకటించారు. బ్యాంకు ఆవరణలోని బోర్డుపై 362 మంది చేనేత కార్మికుల పేర్లను విడుదల చేయడంతో బ్యాంకు దగ్గరకు కార్మికులు తమ తమ పేర్లను చుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. లీస్టులో ఇంకా ఎవ్వరి పేర్లు అయిన నమోదు కాకుంటే మేనేజర్‌ను సంప్రదించాలని తెలిపారు. అలాగే ఆంధ్రబ్యాంకులో సబ్సిడి రుణాలను పొందిన లబ్ధిదారులు, రైతులు ఖాతదారులు తప్పని సరిగా ఆధార్‌లింకు చేసుకోవాలని చెప్పారు. భవిష్యత్‌లో ప్రభుత్వ రుణాలను సబ్సిడిలను పొందడానికి ఆధార్‌నెంబర్ అవసరం అయినందున ఖాతదారులందరూ బ్యాంకు సిబ్బందికి సహాకరించి ఆధార్‌నెంబర్‌ను ఖాతలకు లింకు చేసుకోవాలని ఆయన తెలిపారు.



ఆంధ్రబ్యాంకు మేనేజర్ సాకేత్‌కుమార్

టీమాస్ ప్రజల సమస్యలను ఆధ్యయనం చేశారు

టీమాస్ జిల్లా నేత బాల్‌రెడ్డి

వీపనగండ్ల,జనవరి6,మనంన్యూస్‌: వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో శనివారం తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేధిక టీమాస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై టీమాస్ జిల్లా నాయకులు బాల్‌రెడ్డి బృందం ఆధ్యాయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, అణగారిన కులాల ప్రజలు ఆనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గతంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకు నేటి వరకు బిల్లులు రాలేదని, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం దారుణమని, గ్రామంలో మనిషి చనిపోతే బోందపెట్టడానికి మూడు అడుగులు జాడ లేనటువంటి పరిస్థితి నెలకొందన్నారు. గతంలో మధుసూదన్‌రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లీఫ్ట్ నిర్మాణం చేపడుతామని హామి ఇచ్చారని అది నేటి వరకు ఆచరణలో అమలు కాలేదన్నారు. అదే విధంగా జూరాల చివరి అయకట్టు వరకు నీరందిస్తామని ప్రభుత్వ అధికారులు రైతులకు హెచ్చరిస్తున్నారు గానీ జూరాల చివరి అయకట్టు వరకు నీరందించకపోతే రైతులను సమీకరించి ఆందోళనలు చేస్తామని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్క దళితులకు ఎస్సీ కార్పోరేషన్ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీమాస్ బృందం ఆది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు స్పెషల్ కాస్లులు

పెద్దమందడి, జనవరి 6, మనం న్యూస్‌: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఈనెల నుండి జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు ఆదేశాల మేరకు 9,10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం వరప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక తరగతులు ఉదయం 9గంటల నుండి 10 గంటల వరకు, సాయంత్రం 5గంటల నుండి 6 గంటల వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు శ్రద్దగా చదివి అవగాహనతో పరీక్షలు రాసి మార్కులు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రత్యేక తరగతులు రెండు నెలల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు.

డబుల్ బెడ్‌రూం స్థలం పరిశీలనకు రావాలని ఆర్‌డీవోకు వినతి పత్రం



వినతి పత్రం అందజేస్తున్న వామన్ గౌడ్, చెన్నకేశవ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి

కొత్తకోట, జనవరి6, మనం న్యూస్‌: ఇళ్లు లేని నిరుపేదలకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం కొత్తకోట పట్టణంలో స్థలాన్ని పరిశీలించి డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం స్థలం కేటాయించాలని వనపర్తి జిల్లా కేంద్రం ఆర్‌డీవో చంద్ర రెడ్డిని సర్పంచ్ చెన్నకేశవ రెడ్డి, సీడీసీ చైర్మన్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు వామన్ గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు గిన్నె కొండా రెడ్డి, సాక బాలనారాయణ, టీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ, వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

వీపనగండ్ల,జనవరి6,మనంన్యూస్‌: వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చేపల సాయిబాబు ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా రాముడు, ప్రధాన కార్యదర్శిగా రామన్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా చంటి, సహాయ కార్యదర్శిగా కృష్ణ, 11 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభాకర్, కృష్ణారెడ్డి, బాలస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రైసైకిల్‌కు మరమ్మతు చేయించండి

అమరచింత, జనవరి 6, మనం న్యూస్‌: అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామ పంచాయతికి ప్రభుత్వం మంజూరు చేసిన ట్రైసైకిల్ చేడిపోయి గత ఆరు నెలలు కావస్తున్న గ్రామ సర్పంచు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో చెత్త, చెదారాన్ని తీసుకుపోవడానికి ట్రైసైకిల్ ద్వారా సిబ్బందికి అప్పగిస్తే గ్రామ పంచాయతి ఆవరణలోనే ఆ సైకిల్‌కు మరమ్మతులు చేయకుండా వదిలివేశారని వారు విచారణ వ్యక్తం చేశారు. గ్రామంలోని వివిధ వార్డులలో మురికి, చెత్త, చెదారం పెరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని సీపీఎం నాయకులు కురుమూర్తి విచారం వ్యక్తం చేశారు. వెంటనే గ్రామ పంచాయతిలో మూలకు పడిన ట్రైసైకిల్‌ను మరమ్మతులు చేయించి గ్రామ పరిసరాల పరిశుభ్రతకు సహాకరించాలని అధికారులను కోరుతున్నారు.



గ్రామ పంచాయతి ఆవరణలో మూలకు పడేసిన ట్రైసైకిల్

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈర్ల నర్సింహ్మా

నాగర్‌కర్నూల్ టౌన్,జనవరి06, మనంన్యూస్ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్ల పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని శనివారం పార్టీ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కేశవ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఈర్ల నర్సింహ్మా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం, దళితుల,మైనార్టీలపై దాడులకు పూనుకుంటుందన్నారు. ఇదే సంధర్భంలో జర్నలిస్టులు, రచయితలపై దాడులు చేస్తూ హత్యలు చేస్తున్నారన్నారు. శాస్త్రవేత్తలపై దాడులు పెరిగాయనీ, ఉన్నత విద్యాలయాల్లో మతోన్మాదుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వామపక్ష విద్యార్థులపై దాడులు చేయడం హేహమైన చర్యగా పరిగనించారు. మహరాష్ట్రలో హిందు, దాని అనుబంధ సంస్థలు దళితులపై దాడి జరిపి రాష్ట్రమంతా హింసకు కారకులయ్యారన్నారు. నోట్ల రద్దు ద్వారా కార్మికుల ఉపాధిని దెబ్బతీశారనీ, నల్లధనం వెలికితీసే సామర్థ్యం ఈ నాయకులకు లేదని విమర్శించారు. అవినీతి నిర్మూలన నినాదంతో రూ. 500, రూ. వెయ్యినోట్లను రద్దు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. జిఎస్టీ సేవల వల్ల నిరుపేద, మధ్యతరగతి సామాన్యులపై పన్నుల రూపేనా పెనుభారం మోపుతుందని ఆరోపించారు.రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మూడెకరాల భూమి, రెండు గదుల ఇండ్ల నిర్మాణం ఉట్టి ప్రగాల్బాలే నని ఏద్దేవా చేశారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలంచెందాయన్నారు. అధికారాన్ని, డబ్బును కాపాడుకోవడానికే రాజకీయాలలోకి వచ్చారు. తప్పా ప్రజలకు సేవ చేసే ఉద్దేశ్యం లేదన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను పల్లెపల్లెలో ప్రజలకు ఉద్యమాల ద్వారా వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.బాలనర్సింహ్మా, కార్యవర్గ సభ్యులు హెచ్.ఆనంద్‌జీ, టి. నర్సింహ్మా, వేముల శ్రీను, విజేయుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కొమ్ము భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పి.గోపాల్, శంకర్‌గౌడ్, మల్లేష్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

భవాని మాతకు ఐదు తులాల బంగారు అభరణం

కొత్తకోట, జనవరి6, మనం న్యూస్ః పట్టణంలోని భవాని మాత ఆలయంలో భవాని మాతకు భక్తులు కి.శే. పొగాకు బద్రప్ప సతీమణి పొగాకు శైలజమ్మ వారి కుమారులు పొగాకు మహేష్, పొగాకు ప్రసాద్, పొగాకు అనిల్ కుమార్‌లు లక్ష అరవైఐదు వేలు విలువ చేసె బంగారు అభరణం భవాని మాత సమర్పించగా ఆలయ అర్చకులు నందు స్వామి అభరణం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవాని మాత కొరిన కొర్కెలు తీర్చే కొంగు బంగారంగా భావించి భక్తులందరూ మొక్కులు తీర్చుకుంటారన్నారు. ప్రతి ఒక్కరు కష్టాలు తీరుస్తూ అమ్మవారు భక్తులను ఆశీర్వదిస్తుందన్నారు. అమ్మవారి దీవేనలు ఎల్లప్పుడు ఉంటాయని భక్తులకు సూచించారు.


అర్చకులకు బంగారు అభరణం అందిస్తున్న పొగాకు శైలజమ్మ

ఎంపీడీఓగా త్రిపాద్ నియామకం



ఆత్మకూర్, జనవరి6, మనం న్యూస్: మండల అభివృద్ధి అధికారిగా మహబూ బ్‌నగర్ పట్టణానికి చెందిన త్రిపాద్ శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో పదవీ బాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం విధులు నిర్వహి స్తున్న ఇంఛార్జీ ఎంపీడీఓగా నాగేంద్రం కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి రెగ్యూలర్ ఎంపీడీఓగా త్రిపాద్‌కు ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ త్రిపాద్ మాట్లాడుతూ మక్తల్ మండలం జక్లేర్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించానని తెలిపారు. ప్రభుత్వం 2011లో నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష విభాగంలో ఎంపీడీఓగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉమ్మడి మండలాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఉద్యోగులు, ప్రజలు సహకరించాలని కోరారు. అన్ని విధాలుగా ప్రజలకు సహకరించి తమ సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తూ అభివృద్ధికి ముందడుగు వేస్తామన్నారు. ఎంపీడీఓను సూపరింటెండెంట్ నాగేంద్రం, ఇఓపీఆర్‌డీ రఘునాథ్‌రెడ్డి, ఏపీఓ సుకన్య శుభాకాంక్షలు తెలిపారు.

నేడు హైదరాబాద్‌లో పోరు గర్జన

బిజినేపల్లి, జనవరి06, మనంన్యూస్ః రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో ఆదివారం చాకలిపోరుగర్జనను నిర్వహిస్తున్నట్లు జిల్లా రజక ఐక్యవేధిక కన్వీనర్ పాలెం నర్సింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని చాకలి కులస్థులు ఇబ్బందులను చర్చించి ప్రభుత్వానికి నివేధించే విషయంలో నిర్వహిస్తున్న పోరుగర్జన బహిరంగ సభకు రజకులంతా విధిగా హజరు కావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే 18 రాష్ట్రాలు 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఎస్సీ జాబితాలో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా చాకలి కులస్థులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆయన కోరారు. ఈ విషయంపై కొత్తకుంట శ్రీలక్ష్మి 7వేల కి.మీ మహపాదయాత్ర నిర్వహించి నేడు ఈ సభకు చేరుకుంటుందని తెలిపారు. రజకులు విధిగా భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలలల నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకునేందుకు ముందుకురావాలని అన్నారు.పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోవచ్చని, ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం కోకన్వీనర్ కొత్త మల్లేష్, సలహదారు గుడ్లనర్వ బాలస్వామి, గుడిపల్లి మల్లేష్, బంగారయ్య, ఆంజనేయులు, నర్సింహ్మా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకోసమే టీమాస్

టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యురాలు గీత

తెలకపల్లి, జనవరి06, మనంన్యూస్ః రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల వేధిక పనిచేస్తుందని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యురాలు కందికొండ గీత తెలిపారు. శనివారం మండల పరిధిలోని బొప్పాల్లి, నడిగడ్డ గ్రామాలలో టీమాస్ జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని దొరల పాలన నుంచి విముక్తి చేయాలని కోరారు. అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరు ఏకం కావాలన్నారు.బహుజనుల రాజ్యాధికారం సాధించుకోవాలని అన్నారు. ప్జల ఆంక్షలతో అనుగుణంగా పరిపాలన లేదన్నారు. ప్రజలకు గొర్రెలు, చేపలు అవసరం లేదనీ, అధికారం కావాలని అందుకు ప్రజలు ముందుకు కదలాలన్నారు. ప్రజలను మభ్య పెట్టింది చాలు ప్రజలకు ఏం అభివృద్ధి చేశారో చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతియేట రూ.230 కోట్ల మద్యం వ్యాపారం చేస్తూ ప్రజలను పీడిస్తుందన్నారు.దీని వలన మధ్యతరగతి కుటుంబాలు చిన్నబిన్నమవుతున్నాయని ఆవేధనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీమాస్ మండల కోకన్వీనర్ గోపాస్ లక్ష్మణ్, మండల నాయకులు నందిపేట భాస్కర్, కొంగరి కాశన్న, చిట్టిబాబు, మాజీ సర్పంచ్ బుచ్చల్, నర్సింహ్మా, సురేష్, రాజు, మల్లేష్‌లు పాల్గొన్నారు.


జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న కందికొండ గీత


తెలంగాణలో విద్యుత్ ఘనత బీజేపీదే

– ఉద్యోగాలపై నిగ్గు తేల్చని ప్రభుత్వం
– యువత కోపాగ్నిలో టీఆర్ఎస్ దహనం ఖాయం
– సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ బాదం రాఘవేందర్

కల్వకుర్తి, జనవరి6, మనంన్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ అద్వితీయంగా అభివృద్ధి సాధించడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కారణమని, తెలంగాణలో 24గంటల నిరంతర విద్యుత్ ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుందని సోషల్‌మీడియా జిల్లా కన్వీనర్ బాదం రాఘవేందర్ తెలిపారు. కల్వకర్తిలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలోని నేతలు తమ అధినేత కేసీఆర్ కృషితోనే కోతలు లేని విద్యుత్ సరఫరా సాధ్యమైందని పేర్కొంటున్నారని, అయితే కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో, ఎన్నికల ప్రచారంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని పేర్కొనడం జరిగిందని అయితే ఎందుకు నియామకాల విషయంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని రాఘవేందర్ ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ సమస్యను పరిష్కరించే క్రమంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లను నార్త్, సౌత్ గ్రిడ్‌లకు అనుసంధానం చేయడంతో దేశ వ్యాప్తంగా మోడీ పాలనలో 19 రాష్ట్రాలు మిగులు విద్యుత్ రాష్ట్రాలుగా అవతరించాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు తెలంగాణ సీఎం కేసిఆర్ పేరు చెప్పుకుని పథకాలను పేర్లనుమారుస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణను అన్ని విధాలుగా మోడి ఆదుకుంటున్నారని.. తానే స్వయంగా అభివృద్ధి చేస్తున్నట్లు కేసిఆర్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఆయనకు ప్రజలను మభ్య పెట్టడం తప్పా వేరే పని లేదన్నారు.2019 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఇప్పటికే కేసీఆర్ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాఘవేందర్ తెలిపారు. టీఆర్ఎస్ యావత్తు తెలంగాణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ఉద్యోగాలు ప్రకటిస్తామని చెప్పి తీవ్రంగా మోసం చేసిందని పేర్కొన్నారు. తెలంగాణ యువత కోపాగ్నిలో టీఆర్ఎస్ పార్టీ మాడిపోవడం ఖాయమని రాఘవేందర్ తెలిపారు.



'పది'లో మంచి ఫలితాలు సాధించాలి



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఓ అశోక్ కుమార్

అలంపూర్, జనవరి 06, మనం. న్యూస్ : ఈ ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎంఇఓ అశోక్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(దళితవాడ)లో పదో తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ... ఈ రెండు నెలలు విద్యార్థులు బాగా చదువుకునేలా సహకరించాలని, పిల్లలకు ఎలాంటి పని ఒత్తిడి లేకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. తెల్లవారుజామున పిల్లలు చదువుతున్నారా.. లేదా.. చదువుకుంటే భవిష్యత్తు ఎలా ఉంటుంది, మాలాగా కష్టపడొద్దంటూ తమ పిల్లలకు చెప్పాలని తల్లిదండ్రులకు ఎంఇఓ సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను ఇంటి దగ్గర సమయం వృథా చేయకుండా చదువుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వెనుక బడిన విద్యార్థుల సామర్థ్యం పెంచేందుకు వారాంతపు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠ్యాంశాలు ఏవైనా అర్థం గాకపోతే ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని వివరించడం చాలా బాగుందని తల్లిదండ్రులు తెలిపారు. మా పిల్లలు ఏ రకంగా చదువుకుంటున్నారో గమనించి బాగా చదువుకునేలా చూస్తామని, పాఠశాలకు క్రమం తప్పకుండా వెళ్లేలా జాగ్రత్తలు తీసుకుంటామని తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ హెచ్‌ఎం అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యాయులు వెంకట్రామయ్యశెట్టి, నాగరాజు, శ్యాంసన్, రాజశేఖర్, అస్రఫ్ ఉన్నీసా, తాహేర్ ఉన్నీసా, పార్వతమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులపై ఆంక్షలొద్దు

సర్వసభ్య సమావేశంలో సర్పంచులు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

అలంపూర్, జనవరి 06, మనం. న్యూస్ : 14వ. ఆర్థిక సంఘం నిధులను ఖర్చు చేసే విషయంలో ప్రభుత్వం ఆంక్షలు పెట్టవద్దని మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అధికారులను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శంషాద్ ఇస్మాయిల్ అధ్య క్షతన శనివారం సర్వసభ్య సమావే శాన్ని నిర్వహించారు. ఈ సంరదర్భంగా ఆయా శాఖల అధికారులు మండ లంలో చేపట్టిన అభివృద్ధి పనులను సమావేశంలో వివరించారు. మరుగు దొడ్లు నిర్మించుకున్న చాలా మంది లబ్ధిదారులకుబిల్లులు రాలేదని గుర్తు చేశారు. 14వ. ఆర్థిక సంఘం నిధులు ఉన్నప్పటికీ కేవలం పారిశుధ్యం, తాగునీటి కోసం మాత్రమే ఖర్చు చేయాలని నిబంధనలు విధించడం ఇబ్బందిగా ఉంటుందని సర్పంచులు తెలిపారు. సీసీరోడ్లు, డ్రెయినేజీ కాల్వల నిర్మాణానికి ఇతరత్ర పనులకు ఈ నిధులను ఉపయోగించుకునేలా వెసులుబాటు కల్పించాలని సమావేశంలో సర్పంచులు కోరారు. పంట నష్టపరిహారం నిధులు చాలా మంది రైతులకు రాలేదని సభ్యులు గుర్తు చేశారు. బస్సు సౌకర్యం అలంపూర్‌కు పూర్తి స్థాయిలో కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపిటిసిలు కోరారు. మార్చిలో ఉపాధి పనులు ప్రారంభించేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సూర్యబాబుగౌడ్, మండల ఉపాధ్యక్షలు రామచంద్రారెడ్డి, ఎంపిడిఓ మల్లికార్జున్, తహసీల్దారులు డి. లక్ష్మి, మధుసూదన్, ఎంపిటిసిలు సదానందమూర్తి, పి. కృష్ణయ్య, నాగభూషణమ్మ, విజయలక్ష్మి, సర్పంచులు పి. జయరాముడు, విజయభాస్కర్‌రెడ్డి, కాంతారెడ్డి, వెంకటస్వామి, వీరన్న గౌడ్, ప్రభావతి, ఎస్. వెంకటమ్మ, ఎంఇఓ అశోక్ కుమార్, ఏఓలు అనీత, నవత, ఇఓఆర్డీ రమణారావు, పిఆర్ఏఇ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షర భారత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

చిన్నంబావి, జనవరి6, మనం న్యూస్: మండలానికి సమీప గ్రామమైన ఉమ్మడి మండల జటప్రోల్ గ్రామంలో సాక్షర భారత్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యకమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్‌లో పాల్గొనాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకున్నప్పుడే పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు.ఇళ్ల మధ్యలో చెత్తచేదారం లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలని ప్రజలకు వారు సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా సహకరించి పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలు అవగాహన పొందాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పిల్లలు చేతులు సబ్బుతో శుభ్రంగా కడగాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ సుజాత, ఎపీఓ అఖ్తరున్నీసాబేగం, మార్కెట్ ఛైర్మన్ రాంచంద్రరెడ్డి, ఎంపీపీ లావణ్య కృష్ణాప్రసాద్, సర్పంంచు ఈశ్వరమ్మ గోవిందుగౌడ్, వీసీఓలు చందన్‌గౌడ్, కురుమయ్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు

సెక్షన్ 30ని ఎత్తివేయాలి

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహయ్య

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 6,మనం న్యూస్:సెక్షన్ 30ని వెంటనే ప్రభుత్వం ఎత్తివేయాలని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహ్మయ్య డిమాండ్ చేశారు. శనివారం వాడు మహామహానాడు ఆద్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మిట్ట మీది బాల్‌రాజ్‌అద్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నర్సింహ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 1891లో బ్రిటీష్ ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోదుల మీద రాజద్రోహం క్రింద ప్రవేశపెట్టిన సెక్షన్ 30ని ఇప్పుడు టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజాస్వామిక వాదుల మీద ప్రశ్నించే గొంతులమీద , ఉద్యమకారుల మీద సెక్షన్ 30 ని చెత్తి ప్రశ్నించే గొంతులను తొక్కడం చాలా దారుణమన్నారు. దీన్ని మాలమహానాడు తీవ్ర ంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు మిట్టమీది బాల్‌రాజ్, జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, పట్టణ అద్యక్షుడు కానుగడ్డ నరేందర్‌రాజ్, గుంత లక్ష్మయ్య, బాలకిష్టయ్య, దరిపల్లి ఆంజనేయులు,ముని స్వామి, అశోక్‌కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సును నడపాలి

హామిలు ఇచ్చే వరకే ప్రజాప్రతినిధులు, అధికారులు

వీపనగండ్ల,జనవరి6,మనంన్యూస్:వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్నటువంటి జూనియర్ కళాశాలకు ఇతర గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు సాయంత్రం సమయాల్లో బస్సు సౌకర్యం లేక కాలినడకన విద్యార్థులు గ్రామాలకు వెళ్తున్నారని గ్రామ ప్రజలు అన్నారు. కల్వరాల, సంపట్‌రావుపల్లి, అమ్మాయిపల్లి, గోపల్‌దిన్నె గ్రామాలకు చెందిన కళాశాల విద్యార్థులు సాయంకాలం సమయంలో బస్సు సౌకర్యం లేక విద్యకు దూరమవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. గత రెండు, మూడు నెలల కిందట కలెక్టర్ శ్వేతామహంతికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులకు వినతి పత్రం ఇచ్చారు కానీ నేటి వరకు బస్సు సౌకర్యాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, డిపో మేనేజర్ విద్యార్థులపై మమకారం చూపించలేకపోతున్నారని అన్నారు. డిపో మేనేజర్ వారం లోపు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని చెప్పి నేటి వరకు కూడా బస్సు సౌకర్యాన్ని కల్పించలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి విద్యార్థులు పడుతున్న సమస్యలను పరిష్కరిచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ధర్మదీక్షను విజయవంతం చేయండి

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి6,మనంన్యూస్ఃసీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నియోకజవర్గం గజ్వేల్‌లో 10వేల మందితో ఆయుత ధర్మదీక్షను నిర్వహిస్తున్నట్లు సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మోహన్‌బాబు, జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి సాయిచందర్‌రెడ్డిలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ ఉపాద్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లెందుకు ఈ దీక్ష చేపడుతున్నామని వనపర్తి జిల్లాలోని అన్ని శాఖల సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయుద ధర్మదీక్షను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆయుత ధర్మదీక్షకు తరలిరావాలి

ఆత్మకూర్,జనవరి6,మనంన్యూస్: ప్రభుత్వం జారీ చేసిన సీపీఎస్ రద్దుకు నిరసనగా నేడు గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మదీక్షకు ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు తరలి రావాలని 4వ తరగతి ఉద్యోగుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. సీపీఎస్ కొనసాగించడం వల్ల ఉద్యోగస్తుల కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జరగబోవు ఆయు త ధర్మదీక్షకు జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు అధి క సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

శ్రీనివాస్ నియామకంపై హర్షం

కొత్తకోట, జనవరి6, మనం న్యూస్ః తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విధ్యార్థి నేత ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నుకోవడంతో టీఆర్ఎస్ పార్టీ విధ్యార్థి విభాగం జిల్లా నాయకులు శ్రీనూజీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమం సమయంలో పోరాటంలో చురుకుగా పాల్గొన్న వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నత పదవులు అందజేస్తుండటం ఉద్యమకారులు సంతోషించదగ్గ విషయం అని ఆయన అన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



జిల్లా వ్యవసాయ అధికారిని సుజాత

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ః వ్యవసాయ యాంత్రికరణ పథకానికి రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిని సుజాత తెలిపారు. 2017-18 సంవత్సరానికిగాను వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా నార్మల్ స్టేట్ ప్లాన్(ఎన్ఎస్‌పీ) కింద వనపర్తి జిల్లాకు 82 పెద్ద ట్రాకర్లు, రెండు వరి కోత యాంత్రాలు, ఐదు మిని ట్రాక్టర్లు కేటాయించడం జరిగిందని ఆమె వివరించా రు. ట్రాక్టర్లకు సబ్సిడి గరిష్ట పరిమితి జనరల్ కేటగిరి కింద రూ.3.5ల క్షలు 50శాతం సబ్సిడి, ఎస్సీ, ఎస్టీ కేటగిరిల కింద రూ.6.65లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని తెలిపారు. వరి కోత యాంత్రా లకు గరిష్ట పరిమితం రూ.10లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందని, మిని ట్రాక్టర్‌కు సబ్సిడి పరిమితి జనరల్ కేటగిరి కింద రూ.1.75లక్షలు నిర్ణయించడం జరిగిందని చెప్పారు. సబ్సిడి పరిమితి రూ.5లక్షలకు మించినట్లు అయితే అట్టి పరికరాలకు రైతు సంఘాలకు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద సన్న, చిన్న, మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె చెప్పారు. అర్హత కలిగిన రైతులు మండలాల వారిగా ఈనెల 8వ తేది నుండి 16వ తేది వరకు సమగ్ర వివరాలతో నింపిన దరఖాస్తులను వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సంతకంతో సమీప వ్యవసాయ అధికారికి ఇవ్వాలని ఆమె కోరారు.

ప్రయివేట్ వాహనాల్లో పరిమితి మించితే కఠిన చర్యలు

ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

నాగర్‌క ర్నూల్ మనంప్రతినిధి, జనవరి06,మనంన్యూస్ః ప్రయివేట్ వాహనాలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుంటే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు. శనివారం నాగర్‌కర్నూల్ ఆర్టీసి రివిజనల్ మేనేజర్ మద్దిలేటిఎస్పీని కలిసి పలు సమస్యల పట్ల ఒక వినతిని అందజేశారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసి యాజమాన్యం ఇచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బస్సులు నడిచే ప్రాంతంలో బస్సు వచ్చే 5 ని॥ లముందు ప్రయివేట్ వాహనాలు వచ్చి ప్రయాణీకులను ఎక్కించుకొని వెళ్తునాయన్నారు. జిల్లాలో అన్ని బస్సు డిపోలు నష్టాల్లో ఉన్నాయనీ ఎస్పీకి అందజేసిన వినతి ప త్రలంలో మందిలేటి తెలిపారు.ఎస్పీ ఆర్టీసి సమస్యలను పరిష్కరించేందుకు ప్రయివేట్ వాహనాల యజమానులు ఖచ్చితంగా రోడ్డు సెఫ్టి నిబంధనలు పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, ఆర్టీసి ఆర్ఎం మద్దిలేటి

నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ తప్పని సరిగా చేయాలి

- జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 6,మనం న్యూస్ః మహబూబ్‌నగర్ జిల్లాలో గత సంవత్సరం హరితహారంలో నాటిన మొక్కల జియో ట్యాగింగ్ తప్పని సరిగా చేయాలని వివిధ డిపార్టుమెంట్‌ల అధికారులను జిల్లా కలెక్టర్ రోనాల్డ్‌రోస్ అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో ఏర్పాటు చేసిన హరితహారంలో నాటిన ప్రతి మొక్కు జియో ట్యాగింగ్ తప్పని సరిగా చేయాలని, వివిధ డిపార్టుమెంట్‌ల అధికారులు మీ పరిదిలో నాటిన మొక్కల పూర్తి వివరాలు ఎన్ని బ్రతికి ఉన్న వాటి రిపోర్టు తయారు చేయాలని, వచ్చే సోమవారం నాటికి నివేదికలు అందించాలని, టీఎస్ఆర్‌టిసి, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, డియంఅండ్‌హెచ్‌వో, ఆర్‌డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, బిసి వెల్ఫేర్,మైనార్టీ వెల్ఫేర్ మొదలైన శాఖల వారు నివేదికలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి శాఖకు ఇచ్చిన టార్గెట్ ఇప్పటి నుండే ప్రణాళికలు తయారు చేసుకుని జిల్లా యాక్షన్ ప్లాన్‌తో పాటు డిపార్టుమెంట్ వారిగా యాక్షన్ ప్లాన్ తయారు చేఉసుకుని ఆన్‌లైన్‌లో యాక్షన్‌ప్లాన్ నమోదు చేసుకున్నట్లు అయితే నాటిన మొక్కలు జియో ట్యాగింగ్ సులభతరం అవుతుందని, గత సంవత్సరం మొక్కలు నాటడంతో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రేపు మీరు నాటబోయే మొక్కల విషయంలో అలాంటి తప్పిదాలు రాకుండా చూసుకుఓవాలని ఆయన అన్నారు. వచ్చే సమావేశం నాటికి యాక్షన్‌ప్లాన్‌లని సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి గంగిరెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఏడి విజయ్‌కుమార్, జిల్లా పౌర సంబంధాల , పర్యాటక శాఖఅధికారి యస్. పాండురంగారావు పశుసంవర్ధకశాఖ ఏడి దుర్గయ్య, హౌజింగ్ పిడి రమణరావు, జిల్లా పంచాయతి శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ట్రాన్స్‌ఫోర్టు అధికారిణి మమత ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న విపక్షాలు

- వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకే కేసీఆర్ ఆహోర్నిషలు కృషి
- తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంపై ప్రజల ఆధారణ
- పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించింది
- రైతులకు 24గంటల ఉచిత విద్యుత్
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్ః రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను విపక్షాలు అడ్డుకుంటున్నాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి మూడున్నర సంవత్సరాలలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుంటే విపక్షాలు రద్దాంతం చేస్తూ పనులను అడ్డుకుంటూ కోర్టుల్లో కేసులు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకే కేసీఆర్ ప్రభుత్వం ఆహోర్నిషలు కృషి చేస్తున్నదని అందులో భాగంగానే రైతులకు 24గంటల కరెంటు, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, జూలై నెల నుండి పెట్టుబడుల కోసం ఎకరాకు రూ.8వేలు ప్రభుత్వం ఇస్తుందని ఆయన గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్‌ది అని వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రాత్రికి రాత్రే కాదని దశల వారిగా అభివృద్ధిగా చెందుతుందని చెప్పారు. రాష్ట్రంలో మనకు కావల్సినంతా మిగులు దశలో విద్యుత్ ఉందని ఆయన చెప్పారు. గతంలో ప్రతిపక్ష నేత జానారెడ్డి మీ ప్రభుత్వ హయంలో 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తే టీఆర్ఎస్ పార్టీ తరపున నేనే స్వయంగా ప్రచారం చేస్తానని చెప్పిన జానారెడ్డి ఇప్పుడు ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకున్నదని వివరించారు. దక్షిణ తెలంగాణలో పాలమూరు ప్రాజెక్టు ద్వారా 12లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని చెప్పారు. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోని ప్రతి వర్షపు చుక్క ప్రభుత్వం ఒడిసి పట్టుకుంటున్నదని తెలిపారు. రైతులు పెట్టిన ఎట్టుబడికి సమానంగా రావడానికి శాస్త్రవేత్తలు ఆధ్యాయనం చేస్తున్నారని వ్యవసాయ అధికారులు గ్రామాలలో ఏ విధంగా వ్యవసాయాన్ని చేయాలో, ఏ రకమైన వంగడాలు వేయాలో రైతులను చైతన్యం చేస్తున్నారని చెప్పారు. రైతు సమన్వయ సమితిలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. 60ఏళ్లుగా రాష్ట్ర ప్రజలను ఆంధ్ర నాయకులు మోసం చేశారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే మద్దతు ధర ప్రకటిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి హయంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందా అని ఆయన ప్రశ్నించారు. ఈ రోజు రోడ్డుపైకి ఎక్కి డ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం 40వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను సబ్సిడి కింద తెచ్చామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మార్కెట్‌కు తెచ్చిన ధాన్యాన్ని మద్దతు ధర వస్తేనే అమ్మాలని లేదంటే గోదాంలలో నిల్వ ఉంచుకోవాలని ఆయన సూచించారు. రైతుల ఆర్థిక పరిస్థితి కొరకు రైతు బంధు పథకం కింద రుణాలు కూడా మంజూరు చేస్తామని అన్నారు. రోగనిరోధ క శక్తి కలిగిన వంగడాలనే రైతులు వాడాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ ఛైర్మన్లు రవికుమార్, గౌనిబుచ్చారెడ్డి, ఎంపీపీ శంకర్‌నాయక్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గట్టుయాదవ్, కౌన్సిలర్లు వాకిటిశ్రీధర్, లోక్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి డీపోలో ఎసి బస్సు ప్రారంభం

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి6,మనంన్యూస్ః వనపర్తి డిపో నుండి హైదరాబాద్‌కు నూతన ఎసి బస్సును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ జి.చిన్నారెడ్డిలు శనివారం ప్రారంభించారు. ముందుగా బస్సుకు పూజలు చేసి స్వయంగా నిరంజన్‌రెడ్డి బస్సును నడిపారు. గతంలో వనపర్తి డిపోలో ఎసి బస్సు లేదని నూతనంగా హైదరాబాద్ వెళ్లెందుకు ఎసి బస్సును ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వనపర్తి నుండి దాదాపు మూడున్నర గంటల ప్రయాణం అవుతుందని ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఈ ఎసి బస్సును ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అఖ్తర్, చంద్రాయుడు, తిరుపతయ్య, రాగివేణు, డిపో మేనేజర్ రామయ్య, ఆర్టీసి నాయకులు యం.డి ఖయ్యూం, టీఆర్ఎస్ నాయకులు వాకిటిశ్రీధర్, యోగానందరెడ్డి, బంకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎసి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

హోమియోపతి వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



హోమియోపతి లోగోను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మనం ప్రతనిధి, జనవరి 6,మనం న్యూస్ః హోమియోపతి వైద్య రంగంలో ఎంతో విశిష్టత కలిగి ఎంతో అనుభవం కలిగిన పాజిటివ్ హోమియోపతి కార్పోరేట్ వైద్యం మహబూబ్‌నగర్ జిల్లాకు రావడంతో ఎంతో ఆనందంగా ఈ వైద్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం నాడు పాజిటివ్ హోమియోపతి క్లినిక్‌ను మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే వి.శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ హోమియోపతి వైద్యాన్ని ఉపయోగించుకొని ప్రజలు పూర్తిస్థాయిలో జబ్బులను తగ్గించుకోవాలన్నారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులు అయినటువంటి ఆస్మా, సోర్యాసిస్ పూర్తిగా ఈ హోమియోపతిలో నయం అవుతాయన్నారు. హోమియోపతిలో ఖచ్చితమైన వైద్యము ఉందని ఎందుకంటే ఇది ఎన్నో రకాలుగా సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా రోగాలకు తక్కువ ఖర్చులో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. అలాగే పాజిటివ్ హోమియోపతి ఇప్పుడు మన మహబూబ్‌నగర్ పట్టణానికి రావడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాధాఅమర్, తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కే.సత్యనారాయణ,హోమతియోపతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ గొర్రెలు

- అక్రమంగా గొర్రెల రవాణా
- నాలుగు వాహనాలు 357గొర్రెలు స్వాధీనం
- నలుగురు డ్రైవర్లు, ముగ్గురు నిందితుల అరెస్టు

ఉండవెల్లి, జనవరి 06, మనం. న్యూస్ : గొర్ల కాపరుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలను కొందరు దళారులు ఇతర రాష్ట్రాలకు తరలించి విక్రయిస్తున్నారు. మండల పరిధిలోని 44వ. జాతీయ రహదారి పుల్లూరు స్టేజీ మహావీర్‌దామ్ సమీపంలో అక్రమంగా గొర్రెలను తరలిస్తున్న నాలుగు వాహనాలను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఎస్ఐ రాంచందర్‌జీ తెలిపిన వివరాల ప్రకారం.... వనపర్తి జిల్లా ఘనపురం మండలం వెంకటంపల్లి గ్రామానికి చెందిన పర్వతాలు, సిద్ధవిష్ణు అనే వ్యక్తులు కాపరుల వద్ద గొర్రెలను కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా గుత్తి పట్టణంలో విక్రయించేందుకు బయల్దేరారు. మొత్తం 357 గొర్రెలను నాలుగు వాహనాల్లో ఏపి22టిఎ6832, టిఎస్06యుబి1720 నెంబర్లు గల డిసిఎం వాహనాలు, టిఎస్05యుబి1542, ఎపి24టిబి5147 నెంబర్లు గల బొలొరో ట్రక్కులలో గొర్లను ఎక్కించి ఇటిక్యాల స్టేజీ వరకు జాతీయ రహదారిపై వచ్చి అక్కడి నుండి ఇటిక్యాల మీదుగా గ్రామాలను దాటుకుంటూ... పుల్లూరు స్టేజీ సమీపంలో జాతీయ రహదారి ఎక్కుతుడంగా... వాహనాలు తనిఖీలు చేసి సబ్సిడీ గొర్రెలు అనే అనుమానంతో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఏఎస్ఐ తెలిపారు. వీటిని పరిశీలించి మండల పశువైద్యాధికారి డాక్టర్ శిరీష 200 గొర్రెలు ప్రభుత్వం సబ్సిడీ కింద ఇచ్చినవే అని మిగతా 157 ఇతరులవని నిర్ధారించారు.

నెల గడవకముందే...

గతేడాది డిసెంబర్ నెల 23న ఇదే తరహాలో నాలుగు డిసిఎం వామనాల్లో 566 గొర్లను రాష్ట్ర సరిహద్దులు దాటిస్తుండగా... మండల పరిధిలోని పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. వాటిలో 366 సబ్సిడీ గొర్రెలు, ఇతరులవి 200 గొర్రెలు ఉన్నాయి. కాపరులు, దళారులు చేసే అక్రమాలకు మూగజీవాలు దాణ, నీళ్ల లేక అలమటిస్తున్నాయి.



పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ గొర్రెలు

కఠిన చర్యలు తప్పవు : ఏఎస్ఐ, రామ్‌చందర్

ప్రభుత్వం సబ్సిడీ కింద పంపిణీ చేసిన గొర్రెలను కొనుగోలు చేయడం, విక్రయించడం రెండూ నేరం. ఇలాంటి అక్రమ తరలింపు పనులు చేసే వారిపై, వాహనాలపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

పై అధికారులకు నివేదిక పంపాము



ప్రభుత్వం ఇచ్చిన గొర్రెలను అమ్మడం చట్టరీత్యా నేరం. ఇలా చేయడం వల్ల కొనుగోలు దారులు, లబ్ధిదారులు, వాహనదారులు అందరూ నష్టపోతారు. గొర్రెలను వాహనాలు ఎక్కించి తరలించే క్రమంలో సరైన సమయానికి తిండి, నీళ్ల అందక వాటి ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తుంది. పట్టుబడ్డ గొర్రెలను పరిశీలించి పై అధికారులకు నివేదిక పంపాము.

(పశువైద్యాధికారి డాక్టర్ శిరీష)

అభివృద్ధి పనులను చేసే ప్రభుత్వాన్ని గుర్తించండి

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర జనవరి 6,మనం న్యూస్ః అభివృద్ధి పనులను చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక శ్రీనివాసగార్డెన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి 34మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ గత సంవత్సరం మొత్తం 226మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ 60ఏళ్ల నుండి తెలంగాణ ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నరేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు అలాగే దేవరకద్ర నియోజకవర్గంలో బీటీ రోడ్లు లేని గ్రామాలుగా గత ప్రభుత్వాలు మారినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, నేడు నియోజకవర్గంలో 29గ్రామాలకు బీటీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన సంవత్సర కానుకగా 24గంటల విద్యుత్‌ను రైతులకు అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని మంచి పనులను చేసుకోవడానికి ప్రజల యొక్క సహకారం ఎల్లప్పుడూ ప్రభుత్వానికి ఉండాలని ఆయన కోరారు. పేద ప్రజల కన్నీళ్లు తూడిచే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అన్నారు. రైతులకు ఈ సంవత్సరం మే నెల నుండి ఎకరాకు 4వేల చొప్పున రెండు పంటలకు 8వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతుల కొరకు ఎల్లప్పుడూ వెన్నంటూ ఉండి రైతుల ఆనందమే నిజమైన తెలంగాణ అన్ని రైతులు బాగుంటేనే బంగారు తెలంగాణ గా అభివృద్ధి చెందుతుందన్నారు . ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి లక్ష్మికాంత్‌రెడ్డి, ఎంపిపి గోపాల్, తహ శిల్దార్ చెన్నకిష్టన్న, ఎంపిడివో భాగ్యలక్ష్మి, డీటీ శిరాజోద్దీన్, ఆర్ఐ జబ్బార్, వీఆర్‌వో వెంకట్రాములు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు కొండారెడ్డి, మార్కెట్ చైర్మన్ జెట్టి నర్సింహ్మారెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్‌అంజన్‌కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కొండ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి6,మనంన్యూస్ః ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందామని ఇందుకోసం అన్ని ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాస గృహంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2018 సంవత్సరపు డైరీ, క్యాలెండర్ ఆయన అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విలువలతో కూడడిన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పాఠశాలలను తగ్గించే రైషనలైజేషన్ ప్రక్రియ చేపట్టబోమని అన్నారు. ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. డీఈఓ సుశీందర్‌రావు మాట్లాడుతూ విద్యా ప్రమా ణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, 10వ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంకర్ నాయక్, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.కృష్ణయ్య, ఎస్.రవిప్రకాష్‌గౌడ్, నాయకులు హమీద్, రామన్‌గౌడ్, తిమ్మప్ప, వెంకటేష్, కృష్ణయ్య, శివుడు, రాందాస్, బాలస్వామి, వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు బంకల రవీందర్, చుక్కరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

బిజినేపల్లి, జనవరి06, మనంన్యూస్ః బిజినేపల్లి మండల పరిధిలోని కానాపూర్ గ్రామంలో శ నివారం ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. మొత్తం 20 జట్లు హజరైనాయి. ఇందులో ఎంజేఆర్ ట్రస్టు తాలుకా ముగ్గుల పోటీ కమిటి సభ్యులు తిమ్మాజిపేట ఎంపిపి జయశ్రీ, జెడ్పీటిసి సువర్ణ,పాలెం సర్పంచ్ సుమలత, కవిత, సంధ్యారాణిలు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఏంజేఆర్ ట్రస్టు కమిటి సభ్యులు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరిగే ప్రతి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని తెలిపారు. నాగర్‌కర్నూల్ శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నాడనీ, ఎంజేఆర్ ట్రస్టు ద్వారా తనస్వంత నిధులు హెచ్చించి పెళ్ళిలు చేస్తున్నారనీ, నిరుద్యోగులకు డిఎస్సీ కోచింగ్ ఇస్తుండం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఘన విజయం సాధిస్తున్నారు. అభివృద్ధే ధ్యేయంగా మర్రి జనార్దన్‌రెడ్డి పనిచేస్తున్నారనీ తెలిపారు. కానాపూర్, కోటాల్‌గడ్డ, సల్కరపేట గ్రామాలలో జరుగుతున్న ముగ్గుల పోటీల కార్యక్రమంలో కమిటి సభ్యులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి సర్పంచ్ తిరుపతయ్య బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పద్మరామన్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం చేస్తున్న సర్పంచ్ తిరుపతయ్య

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.syndicatebank.in



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు:** జేఎల్ఎం: పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** tstransco.cgg.gov.in

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:** నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్ఆర్ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోరరీ ఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** www.aiims.edu

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు

- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు

- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్ (మెన్):** 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్ (ఉమెన్):** 10 పోస్టులు
3. **బాక్సింగ్ (మెన్):** 4 పోస్టులు
4. **బాక్సింగ్ (ఉమెన్):** 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్ (మెన్):** 3 పోస్టులు
8. **హాకీ (మెన్):** 6 పోస్టులు
9. **జూడో (మెన్):** 5 పోస్టులు
10. **జూడో (ఉమెన్):** 5 పోస్టులు
11. **షూటింగ్ (మెన్):** 10 పోస్టులు
12. **షూటింగ్ (ఉమెన్):** 6 పోస్టులు
13. **స్విమ్మింగ్ (మెన్):** 8 పోస్టులు
14. **వాలీబాల్ (మెన్):** 10 పోస్టులు
15. **రెజ్లింగ్ (మెన్):** 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్ (మెన్):** 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్):** 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** http://www.davp.nic.in/

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- **ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- **ప్రొఫెసర్ (హెచ్ఏజీ):** రూ.67,000 - రూ.79,000
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.



- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- **ఫీజు:** ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేదీ:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లభాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీతోపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్ మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ -4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



దేశ వ్యాప్త సమ్మెకు సిద్ధం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు



కల్వకుర్తిలో వినతి పత్రం అందజేస్తున్న ఆంజనేయులు, తదితరులు

కల్వకుర్తిరూరల్, జనవరి06, మనంన్యూస్ : 2018 జనవరి 17న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల ఆద్వర్యంలో నిర్వహించనున్న స్కీం వర్కర్ల దేశ వ్యాప్త సమ్మెలో సెక్షన్ 22/1 ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులంతా పాల్గొంటారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. కల్వకుర్తిలో ఐసీడీఎస్ కేంద్రంలో శనివారం సమ్మె నోటీస్ అందజేశారు. గర్భిణీలు, బాలింతల 0.6 వయస్సు పిల్లలు, పేద ప్రజలకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసీడీఎస్ తదితర స్కీంలను కేంద్రం నిర్లక్ష్యం చేయడంతో మరింత నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. బడ్జెట్‌ను సగానికి తగ్గించారు. కేంద్రం వెచ్చించే ఖర్చు 60 కాగా, మిగతా 40 శాతం ఖర్చు రాష్ట్రాలు భరిస్తుందన్నారు. ఐసీడీఎస్‌ను ముఖ్యమైనదిగా కాకుండా సాధారణ పథకంగా దృవీకరించారు. రానున్న కాలంలో అవసరమైనప్పుడు ఈ పథకాన్ని నిలిపివేసేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నారని ఆంజనే యులు పేర్కొన్నారు. నెలసరి వేతనాలు, టీఏ, డీఏలు, సెంటర్ల అద్దెలు, రోజువారి పోషకాలు తదితర వసతులు, పోస్టాపీసు ద్వారా ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని నిర్ణయించడం ఏంటని ప్రశ్నించారు. 2011 తర్వాత కేంద్రం అంగన్‌వాడీలకు వేతనం పెంచలేదని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని 45వ ఐఎల్‌సీ సిఫార్సులను అమలు చేయడంలేదని, ఫెన్షన్ సౌకర్యం కల్పించడానికి నిరాకరించడం సరికాదని తెలిపారు. కనీస వేతనం, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు అంగన్‌వాడీ ఉద్యోగులకు కల్పించాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తూ జీఓ నెంబర్ 14ను తెచ్చినట్లు తెలిపారు. 60 ఏళ్లు నిండిన అంగన్‌వాడీలను ఫెన్షన్ లేకుండా ఇంటికి పంపాలని కుట్ర చేసేందుకు జీఓ 19ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఐసీడీఎస్‌కు సంబంధం లేని అనేక పనులు అంగన్‌వాడీలతో చేయిస్తున్నారని, అంగన్‌వాడీల తనీకీల పేరుతో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు వేదిస్తున్నారని తెలిపారు. 4 ఏళ్ల నుంచి యూనిఫాంలు, ఇంచార్జీఅలవెన్స్, స్టేషనరీ తదితర అలవెన్స్‌లు చెల్లించడం లేదని తెలిపారు. కార్యక్రమంలో మాసమ్మ, రాములమ్మ, లలిత, లక్ష్మీ, అనసూయమ్మ, అలివేలు, జానకమ్మ, జయమ్మ, పద్మజ, శోభమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ కరపత్రం ఆవిష్కరణ

ఊర్కొండ, జనవరి06, మనంన్యూస్ : టీమాస్ ఆద్వర్యంలో జనవరి 2 నుంచి ఈనెల 22 వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న ఆందోళనలో పాల్గొనాలని టీమాస్ మండల అధ్యక్షులు జంగయ్య శనివారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఏకం చేయడానికి టీమాస్ అన్ని రంగాల్లో పోరాటం సాగిస్తుందని తెలిపారు. ఈ విషయానికి సంబంధించిన కరపత్రాన్ని ఊర్కొండలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం ద్వారానే సమగ్ర అబివృద్ధి సాధ్యం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించండి

బాలానగర్ జనవరి 6,మనం న్యూస్ః బాలానగర్ మండల పరిదిలోని మోతిఘనపూర్, రాయికల్ మద్యల బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. బీటీ రోడ్డు సౌకర్యం సరిగ్గా లేనందున విద్యార్థులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. కాబట్టి వీలైనవంత త్వరగా సంబంధిత అధికారులు స్పందించి బీటీ రోడ్డు మంజూరు కోసం విద్యార్థులతో ప్రయాణికులకు సౌకర్యంగా ఉం టుందని గ్రామస్తులుఅన్నారు. మంత్రి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు బీటీ రోడ్డుకు మోక్షం లేదని గ్రామస్తులు అన్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి బీటీ రోడ్డు మంజూరు అయ్యే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలయ భూమి స్వాహాకు కుట్ర

- ఈఓ ఇష్టానుసారం టెండర్ డబ్బును స్వప్రయోజనాల కోసం వినియోగం
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం: బీజేపీ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్



ఊర్కొండలో వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, నాయకులు

ఊర్కొండ, జనవరి06, మనంన్యూస్ : పాలమూర్ పూర్వ జిల్లా వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే ఊర్కొండపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయాలనికి సంబందించిన భూమిని స్వాహా చేయడంతో పాటు, ఆలయంలో నిర్వహించిన టెండర్ల ద్వారా వచ్చిన డబ్బు స్వ ప్రయోజనాల కోసం వినియోగించుకున్న ఆలయ ఈఓపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆంజనేయస్వామి ఆలయంలో కొనసాగుతున్న అక్రమాలపై డిప్యూటి తహశీల్దార్ కర్ణాకర్‌కు శనివారం బీజేపీ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ ఊర్కొండపేటకు చెందిన చిరువెళ్లి వెంకటేశ్వర శర్మ 2009 జూలై 7 డీఓసీ నెంబర్ 11363/2009 సర్వేనెంబర్ 238 ఊర్కొండపేట శివారులోని 4 ఎకరాల భూమి దైవ భక్తితో ఊర్కొండపేట ఆంజనేయస్వామి ఆలయానికి రాసి ఇవ్వడం జరిగిందని బీజేపీ మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్ తెలిపారు. అయితే వెంకటేశ్వర శర్మ కొడుకులు ఆలయ ఈఓతో కుమ్మక్కై భూమికి సంబందించిన డాక్యుమెంట్‌లు మార్చుతూ సమగ్ర సర్వేలో ధాత కొడుకుల పేరుపై మార్చే ప్రయత్నం చేశారని నిరంజన్‌గౌడ్ తెలిపారు. ఆలయ భూములను స్వాహా చేసే ప్రయత్నం చేయడంతో పాటు, ఆలయం కొమ్మరికాయలు, తలనీలాలు, పూజా సమాగ్రి, లడ్డు తదితర టెండర్లను నిర్వహించిన అనంతరం వచ్చిన డబ్బును ఆలయం అకౌంట్‌లో వేయకుండా తన స్వంత ఖర్చులకు వినియోగించుకోవడం జరిగిందని నిరంజన్‌గౌడ్ పేర్కొన్నారు. గతంలోనూ అనేక అక్రమాలకు పాల్పడుతూ ఆలయ అభివృద్ధికి ఆటంకంగా మారిన, ఈఓ, ప్రస్తుతం మరింతగా రెచ్చిపోతున్నారని, ఆయన తీరుతో ఆలయానికి చెడు పేరు వచ్చే ప్రమాదం ఉందని, భక్తుల సంఖ్య తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. భూమిని స్వాహా చేయడంతో పాటు, టెండర్లకు సంబందించిన డబ్బును ఎందుకు స్వప్రయోజనాలకు వినియోగించుకోవడంపై ప్రశ్నిస్తే రెండు, మూడు రోజుల్లో ఈ విషయంపై వివరిస్తామని పేర్కొంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఆలయంలో కొనసాగుతున్న అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు గతంలో నిర్వహించిన కొబ్బరి కాయల టెండర్లను రద్దు చేసి, తిరిగి పారదర్శకంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జలాల్, శేఖర్, బుచ్చయ్య, లక్ష్మారెడ్డి, నరేందర్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్తీ కల్లు అమ్మితే చర్యలు తప్పవు

ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధు



గౌడ కులస్తులకు సూచనలు ఇస్తున్న ఇఎస్ మధు

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి6,మనంన్యూస్ః గ్రామాల్లో, పట్టణాల్లో కల్తీ కల్లు అమ్మినట్లు అయితే చర్యలు తప్పవని వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధు అన్నారు. శనివారం పట్టణంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో కల్లు సొసైటిల గౌడ కులస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కల్తీ కల్లును ఎక్కడా కూడా విక్రయించరాదని దీనివల్ల ప్రజలు ఆనారోగ్యాల పాలై మృత్యువాతకు గురవుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం స్వచ్ఛమైన కల్లును మాత్రమే విక్రయించాలని, అందులో సీహెచ్, డైజోఫామ్, మత్తు పదార్థాలు కల్లులో కలుపరాదని సూచించారు. స్వచ్ఛమైన చెట్టు కల్లును మాత్రమే అమ్ముకోవాలని కోరారు. కల్తీ కల్లు విక్రయాలు జరగకుండా అధికారులకు, ప్రభుత్వానికి సహాకరించాలని కోరారు. అదే విధంగా గ్రామాల్లో నాటు సారా విక్రయాలు జరగకుండా చుడాలని చెప్పారు. కల్తీ కల్లు, నాటుసారా వల్ల ప్రజలు ఆరోగ్యానికి ముప్పు ఉందని, మత్తు పదార్థాలు కలుపకుండా సహాకరించాలని కోరారు. వనపర్తి సర్కిల్ పరిధిలోని ఖిల్లాగణపురం, గోపాల్‌పేట, రేవల్లి, పాన్‌గల్, చిన్నంబావి, వనపర్తి మండలాలకు చెందిన గౌడ కులస్తులు ఈ కార్యక్రమానికి హజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో సీఐ వేణుకుమార్, ఎస్ఐ బాలరాజు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీలకు డబ్బులు ఇవ్వొద్దు



మాట్లాడుతున్న మార్కెట్ కమిటి ఛైర్మన్ నర్సింహ్మాగౌడ్

మఖ్తల్ జనవరి 6,మనం న్యూస్ః మఖ్తల్ మార్కెట్‌యార్డు ఆవరణలో రైతులెవ్వరూ సోమవారం నుంచి హమాలీలకు కూలీ డబ్బులు చెల్లించవద్దని మార్కెట్ కమిటి ఛైర్మన్ పి. నర్సింహ్మాగౌడ్ సూచించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హాకా కేంద్రాల్లో రైతులు హమాలీలకు డబ్బులు చెల్లించవద్దని,హాకా ప్రతినిధులే వారికి డబ్బులు చెల్లిస్తారని అన్నారు. ఇప్పటికే రైతులు హమాలీలకు డబ్బులు చెల్లిస్తే వారి అకౌంట్లలో నగదు జమ చేస్తామన్నారు. ఇకపై ఎవ్వరూ హమాలీలకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒక వేళ డబ్బులు డిమాండ్ చేస్తే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మఖ్తల్ పరిధిలో ఇప్పటి వరకు సుమారు 10వేల క్వింటాళ్ల కందులు కొనుగోలు చేశామన్నారు. చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులెవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.

లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



మఖ్తల్ జనవరి 6,మనం న్యూస్ః లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో శనివారం మహిళా ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించడం జరిగిందని, జోనల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీరాం తెలిపారు. లయన్స్ భవనంలో మమిళా ఉపాధ్యాయులు అరుణ్, సృజన, విద్యావతి, లలిత, క్రిష్ణవేణి, సీతమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులుమాట్లాడుతూ సమాజంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి సేవలు వెలకట్టలేనివన్నారు. ఎందరో బాలికలు, మహిళ లకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి స్ఫూర్తితో ప్రతి ఒక్క మహిళ తాము అనుకున్న రంగంలో ఉన్నత స్థితికి చేరుకునేందుకు ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అద్యక్షులు జైపాల్‌రెడ్డి, సెక్రటరీ ఎ. రవికిరణ్, ట్రెజరరీ పాపిరెడ్డి, అక్కల సత్యనారాయణ, రమేష్‌రావు, కర్నెస్వామి, జైపాల్‌రెడ్డి, కట్టా వెంకటేష్, అనుగొండ జగదీశ్, కతలయ్య, డివి చారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పహారాలో వేరుశనగ కొనుగోలు



వేరుశనగను తూకం చేస్తున్న రైతులు, దడవాయులు



మార్కెట్‌లో పోలీసుల పహారా


మార్కెట్‌లో పోటెత్తిన వేరుశనగ

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి6,మనంన్యూస్ః వనపర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పోలీసు పహారాలో వేరుశగన ధాన్యాన్ని రైతులు విక్రయాలు చేశారు. శుక్రవారం వేరుశనగకు మద్దతు ధర కల్పించాలని రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో, ఆందోళన నేపథ్యంలో శనివారం పోలీసులు ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. మార్కెట్‌కు భారీ స్థాయిలో వేరుశనగ విక్రయానికి రైతులు జిల్లాలోని నలుమూలాల నుండి వచ్చారు. రైతుల నుండి ట్రేడర్స్ వేరుశనగను కొనుగోలు చేశారు. మంచి వేరుశనగకు ఒక ధర, నాసిరకంగా ఉన్న వేరుశనగ ధాన్యానికి మరొక ధర నిర్ణయిస్తూ క్రయ విక్రయాలు సాగించారు. రైతుల నుండి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ఉండడంతో ప్రశాంతంగా కొనుగోలు చేపట్టారు. ఆశించిన స్థాయిలో ధర పలకలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుకాలం కష్టపడి పంట పడించి మార్కెట్‌కు తీసుకువస్తే మద్దతు ధర లేకపోవడం ఇదే మొదటి సారి అని ఎప్పుడు కూడా ఇలా జరగలేదని రైతులు వాపోయారు. వ్యాపారస్తులు, అధికారులు మిలాఖత్ అయి రైతులను మోసం చేస్తున్నారని, మద్దతు ధర లేదని, కమిషన్ ఎక్కువగా తీసుకుంటున్నారని, తూకాల్లో మోసాలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రైతుల నుండి వ్యతిరేకత పెద్ద స్థాయిలో వస్తున్న అధికారులు మాత్రం నామమాత్రంగా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. శనివారం కనిష్ట, గరిష్ట ధరలు తెలుసుకునేందుకు మనం ప్రతినిధి ప్రయత్నించగా మార్కెట్ అధికారులు అందుబాటులో లేకపోవడం, ఫోన్‌లో సంప్రదించగా స్పందించకపోవడం గమనార్హం. జిల్లా కలెక్టర్ స్పందించి వనపర్తి మార్కెట్‌యార్డులో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వనపర్తి సీఐ వెంకటేశ్వర్లు, గోపాల్‌పేట ఎస్ఐ సుబ్బరాజు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

పెబ్బేరులో కోచింగ్ సెంటర్లను మూసివేయాలి

డీఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి భరత్

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి 6,మనం న్యూస్ ః వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో అనుమతి లేకుండా పలు కోచింగ్ సెంటర్లు నడుస్తున్నాయని వాటిని వెంటనే మూసి వేయాలని డీఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి భరత్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెబ్బేరులో నవోదయ గురుకుల కోచింగ్ సెంటర్లు ఎన్ని ఉన్నాయో, వాటి గుర్తింపు వివరాలు ఇవ్వాలని కోరుతూ పెబ్బేరు ఎంఇఓకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయగా పెబ్బేరు మడలంలో నవోదయ గురుకుల కోచింగ్ సెంటర్లు గుర్తింపు లేనందున మా దగ్గర కోచింగ్ సెంటర్ల వివరాలు లేవని నిఖిత పూర్వకంగా పేర్కొన్నారని ఆయన చెప్పారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్లు నడుస్తున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవ డం లేదని జిఓ ఎంఎస్ నెంబర్ 200 ప్రకారం అనుమతి ఇవ్వకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలతో పాటు రూ.లక్ష జరిమానా విధించవచ్చని ఆయన గుర్తు చేశారు. గుర్తింపు లేదని అధికారులు సమాచారం ఇచ్చిన ఇంకా పట్టణంలో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారని డీఇఓ సుశీందర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశామని తెలిపారు. చివరిగా ఒక నోటీసు ఇచ్చి కోచింగ్ సెంటర్లను ఐదు రోజుల్లోగా మూసి వేయాలని చెబుతామని అప్పటికి కోచింగ్ సెంటర్లు నడిపిస్తే వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ చేయించి మూసి వేయిస్తామని డీఇఓ చెప్పారని భరత్ వివరించారు. జనవరి 6వరకు సమయం ఇచ్చి విద్యాహక్కు చట్టం జిఓ నెంబర్ 200 ప్రకారం జనవరి 12 రోజు మసివేయిస్తామని హామి ఇచ్చారని భరత్, రవి, పరమేష్ తెలిపారు.



డీఇఓకు పిర్యాదు చేస్తున్న డీఎస్సీ సాధన కమిటీ నాయకులు

ప్రభుత్వం ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం జిల్లా అద్యక్షుడు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 6,మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ కమీషన్ నుఏర్పాటు చేయాలని జిల్లా గిరిజన యువజన, విద్యార్థి సంఘం ప్రసిడెంట్ అద్యక్షులు రమావత్ రవిరాథోడ్, జిల్లా గిరిజన సేవా సంఘం జనరల్ కార్యదర్శి బి.లక్ష్మన్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మెట్టుగడ్డలోని కార్యాలయంలో గిరిజన సేవా సంఘం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కమీషన్‌ను రద్దు చేసి జాతీయస్థాయిలో ఎస్టీ కమీషన్‌ను వేరువేరుగా తెలంగాణ స్టేట్ సెడ్యూల్ ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ఎస్టీ గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకొని భారత రాజ్యంగం ప్రకారం కమీషన్‌ను నియమించాలని వారు కోరారు. రాష్ట్రంలో 50 లక్షలుగా ఉన్న గిరిజనులకు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవాసత్ లక్ష్మణ్‌నాయక్ , గోవిందు నాయక్, కృష్ణానాయక్, చందునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించొద్దు

- అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన కౌన్సిలర్ పాండురంగారెడ్డి



మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 6,మనం న్యూస్ః 14వ వార్డులో ఉన్న 4వ అంగన్‌వాడీ సెంటర్‌ను శనివారం నాడు బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పాండురంగారెడ్డి సందర్శించి పిల్లలకు, గర్భిణీ మహిళలకు పౌస్టికాహారం అందుతుందా అని అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చిన్నపిల్లల కోసం ఎంతో ఖర్చు పెడుతుందని దీన్ని గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అంగన్‌వాడీ టీచర్లు సక్రమంగా అందించి వారి ఆరోగ్యానికి, ఎదుగుదలకు కృషి చేయాల్సి ఉంద న్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్ కోసం అనేక రకమైన ఫుడ్ ఇతర ఆట వస్తువులు తదితర వస్తువులను సమకూరుస్తూ పిల్లల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల వసతులను పిల్లలకు అందుతున్నాయా ? లేదా అని అంగన్‌వాడీ కార్యకర్తలను , మహిళలను అడిగారు.

ఎస్సీ వర్గీకరణ ద్వారా

మాలలకు అన్యాయం

- మాలమహానాడు యువజన రాష్ట్ర అద్యక్షుడు శ్రీనివాస్



రాష్ట్ర అద్యక్షుడు శ్రీనివాస్

మహబూబ్‌నగర్ టౌన్. జనవరి 6,మనం న్యూస్ః రాష్ట్రంలో అన్ని రంగాల్లో మాలలను ప్రభుత్వంలో విస్మరిస్తుందని ప్రభుత్వా నికి రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠంచెప్పాలని మాలమహానాడు రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అద్యక్షుడు బోదిగిలి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం నాడు మనం న్యూస్‌తో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో మాలలకు కనీసం నామినేటెడ్ పదవులు కూడా ఇవ్వకుండా కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. మాలలకు కనీసం నామినేట్ పదవులు కూడా ఇవ్వకుండా , ఎస్సీ కమీషన్ చైర్మన్‌ను మాదిగలకు అవకాశం ఇచ్చి మాలలను అనగదొక్కడం సమంజసంకాదన్నారు. ఎస్సీ కమీషనర్ చైర్మన్‌గా మాలలు పనికిరారా అని ప్రశ్నించారు. మాలలు అంటే రాష్ట్రంలో ఇంత చిన్నచూపు ఎందుకని రాష్ట్రంలో 19ఎస్సీ రిజర్వుడ్ స్థానాన్ని 12చోట్ల మాదిగలకు 3ఎస్సీ లోక్ సభ స్థానాల్లో రెండు మాదిగలకు, ఎస్సీ కార్పోరేషన్‌లో ఇద్దరి సభ్యులను మాదిగలకు ఇచ్చినప్రభుత్వం మళ్లీ వర్గీకరణ పేరుతో మాదిగలకు అన్యాయం జరగకుండా చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో మాదిగలకు అన్యాయమేజరిగిందన్నారు. రాష్ట్రంలో 30లక్షల మాలలు ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధం అవ్వాలని ఇప్పటి వర కు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మాలలు ఎంత మంది లబ్దిపొందారోస్వేతపత్రం విడుదల చేయాలని ఆయన అన్నారు.

డ్రంకన్‌డ్రైవ్‌లో నిందితులకు జైలు శిక్ష, జరిమానా

మఖ్తల్ రూరల్ డిసెంబర్ 6 మనం న్యూస్ః నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డ ఏడుగురిని నారాయణపేట సివిల్ కోర్టులో హాజరుపరుచగా ఒక్కరికి మూడు రోజులు, ఇద్దరికి రెండు రోజులు, నలుగురికి ఒక్క రోజుతో పాటు తల 2రెండు వేల రూపాయలు జరిమాణా విధించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

అల్లిపూర్‌లో కాంగ్రెస్ జెండావిష్కరణకు ఎమ్మెల్సీ రాక

బిజినేపల్లి, జనవరి06, మనంన్యూస్ఃనేడు మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి రానున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు నాయినోళ్ళ బాల్‌రా జ్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి కూచుకుళ్ళ డా॥ రాజేష్‌రెడ్డి అతిథిగా హజరవనున్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ రాకతో కొత్త జవసత్వాలు నింపడం ఊపందుకున్నాయి. 2019లో భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే పనిలో భాగంగా గ్రామాలలో పార్టీని పటిష్టపరిచే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే జెండాను ఆవిష్కరించి కూచుకుళ్ళ దామోదర్‌రెడ్డి ప్రసంగించి పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించ నున్నట్లు తెలిపారు. గ్రామంలో పెద్ద ఎత్తున్న ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకోండి

బాలానగర్ జనవరి 6,మనం న్యూస్ః బాలానగర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందించే ట్రాక్టర్ల కోసం మండల పరిదిలోని అన్ని గ్రామాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రశాంత్‌రెడ్డి స్పష్టంగా తెలిపారు. పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు, ట్రాక్టర్ కంపెనీ పేరును రాసి దరఖాస్తు ఫారాలను వ్యవసాయ కార్యాలయంలో గల అధికారులను అందజేయాలని ఆయన అన్నారు. ఈ నెల 10లోపు రైతులు దరఖాస్తు చేసుకోవాలని, 10వ తేదినే చివరి తేది అని ఆయన తెలిపారు.

మున్సిపాలిటీ సమావేశంలో మీడియాకు హైకోర్టు అనుమతి

- విలేకర్ల సమావేశంలో వెల్లడించిన కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 6, మనం న్యూస్: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో సమావేశాలకు పాత్రికేయులను, మీడియా జర్నలిస్టులను , అనుమతి ఇవ్వకపోవడం భాగ్రపకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లి ప్రజలకు మున్సిపాలిటీపై జరుగుతున్న పలు విషయాలను తెలియకపోవడం దారుణమని ఇట్టి విషయాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకులు హైకోర్టుకు వెళ్లి పాత్రికేయుల యొక్క అనుమతి మున్సిపాలిటీ కార్యాలయ సమావేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట రవికిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్‌యాదవ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారుమాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను టీఆర్ఎస్ ప్రభుత్వం హరించడం మంచిదికాదన్నారు. సుప్రీం కోర్టు గతంలో పత్రికా విలేకర్లకు మీడియా జర్నలిస్టులకు ఎలాంటి భంగం కలగకుండా స్వేచ్ఛగా తమకు అన్ని విధాలుగా ఉన్నప్పుడే మీడియా తన పని తాను చేసుకుంటూ ఉంటుందని చెప్పిన విషయాన్ని ఎవ్వరూ మరిచిపోరాదని వారుగుర్తు చేశారు. ఎక్కడైనా విలేకర్లకి పలు సమావేశాలకు అనుమతి ఇచ్చి జరుగుతున్న విషయాలను ప్రజల వైపు అధికారయంత్రాంగానికి, పబ్లిసిటీ చేయడమే మీడియా ప్రధానంగా పని చేస్తుందని అట్లాంటి మీడియాకే ప్రభుత్వ కార్యక్రమాల సమావేశాలకు మహబూబ్‌నగర పట్టణ మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా అనుమతిని ఇవ్వకపోవడం టీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. నేడు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ సమావేశాలకు మీడియా , పత్రికా రంగం జర్నలిస్టులకు హైకోర్టు ఇచ్చిందని వారుఅ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

అనుగొండ ఆత్మకూర్‌కు బస్సులు నడపాలి

మఖ్తల్ రూరల్ జనవరి 6,మనం న్యూస్: మఖ్తల్ మండలంలోని అనుగొండ గ్రామం నుంచి నియోజకవర్గంలోని ఆత్మకూర్ మండల కేంద్రంలోని బస్సును నడపాలని మఖ్తల్ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహ్మాగౌడ్, అనుగొండ సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి శనివారం నారాయణపేట అసిస్టెంట్ డిపో మేనేజర్ కవితకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుగొండ గ్రామస్తులు నుంచి నిత్యం వ్యక్తిగత పునలపై వెళ్తుంటారని, అలాగే విద్యార్థులు బస్సులు లేక ప్రైయివేట్ వాహనాల మీద ఆదారపడుతున్నారని తెలిపారు. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

నేడు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి06, మనంన్యూస్: జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్‌లో మున్నూరు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంద ర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు యువజన విభాగం ప్రచార కార్యదర్శి పాల మూరి శివ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మ హిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దొంగతనానికి పాల్పడ వ్యక్తి అరెస్టు, రిమాండ్

మేళ్ళచెరువు, జనవరి6 మనంన్యూస్ : మండల కేంద్రంలో ఈనెల 4న నానిబాల భవాని, వెంకటేశ్వర్లు వారి ఇంటికి తాళం వేసి పనులకు వెళ్ళారు. వేపల సింగారం గ్రామానికి చెందిన నందిపాటి వంశీ ఇంటితాళం పగులకొట్టి ఇంట్లో ఉన్న సుమారు రూ.90వేల విలువైన బంగారం చైను, జుకాలు, లాకెట్, మూడు జతల చెవు దిద్దులను దొంగిలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. ఈనెల 5న వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా వ్యవహరిస్తున్న నందిపాటి వంశీని పట్టుకొని విచారణ చేయగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి దొంగిలించబడ్డ వస్తువులను రికవరీ చేసి శనివారం కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

తిరుమలగిరి సాగర్ జనవరి 06, మనం న్యూస్: ఈ నెల 21న హైదరాబాద్ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగే బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాపోలు పరమేష్ అన్నారు. శనివారం తిరుమలగిరిలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నాచియప్పన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని వారు కొరారు. బీసీలకు విద్య ఉద్యోగాలలో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలన్నారు. బీసీ వర్గాలకు చెందిన ఉపాధ్యాయులకు వేతనం తో కూడిన సెలవులు మంజూరు చేయాలని సూచించారు. రాష్ట్ర మహాసభలకు సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కేంద్ర మంత్రి హన్సరాజ్ గంగారాం, రాష్ట్ర మంత్రులు ఈటేల రాజేందర్, జోగు రామన్న యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిరంజన్ వార టం ముఖ్య అతిథులుగా హాజరైతున్నారని వారు తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్యక్షులు మొక్క పరుశురాం, కార్యదర్శి నల్లబోతు వెంకన్న, కొంగురి సత్యనారయణ, పున్న చంద్రకళ, శెట్టి శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాపోలు పరమేష్

నేడు ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న మొక్క పరుశురాం

తిరుమలగిరి సాగర్ జనవరి 06, మనం న్యూస్: నేడు సిద్దిపేట జిల్లా గద్వాల్‌లో టీసీపీఎస్ఈయు ఆద్వర్యంలో తలపెట్టిన సిపిఎస్ ఉద్యోగుల ఆయుత ధర్మదీక్షను వి.యవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు మొక్క పరుశురాం అన్నారు. శనివారం తిరుమలగిరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల భవిషత్‌ను అంధకారంగా మార్చిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఐదు ఏళ్ళు పనిచేసిన ప్రజా ప్రతినిధికి పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం 30 ఏళ్ళు సేవలందింస్తున్న ఉదోగ్యులకు ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నించారు. పెన్షన్ అనేది బిక్ష కాదు ఉద్యోగుల హక్కు అన్నారు. హైకోర్టు దీక్షకు అనుమతి ఇవ్వగా, ఉద్యోగులు శాంతియుతంగా దీక్ష చేస్తామన్న ప్రభుత్వం అడ్డుకోవడం శోచనియం అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చేలా కేసీఆర్ సొంత నియోజకవర్గంలో దీక్ష రుపకల్పన చేస్తున్నామన్నారు. సిపిఎస్ ఉద్యోగులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఒంగురి సత్యనారాయణ, రాపోలు పరమేష్, నల్లబోతు వెంకన్న యాద వ్, తిరుమలగిరి పాఠశాల ఇంచార్జీ సుహాసిని, మోతిలాల్, నోవా, శ్రీనివాస్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

2019లో బిజేపి గెలుపు ఖాయం


జేండా ఎగరవేస్తున్న గంగిడి మనోహర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జనవరి06, మనం న్యూస్ : 2019లో బిజేపి అధికారంలో రావడం ఖాయంమని బిజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం నాడు సాయింత్రం బిజేపి కార్యకర్తలతో కల సి మగ్రిబావి తండాలో బిజేపి జేండాను అవిష్కరించారు.ఈ సందర్భంగా అ యన మాట్లాడుతూ బిజేపి పార్టీ పై ప్రజలు పెద్ద ఎత్తున మక్కు చూపుతును న్నారని అన్నారు.బిజేపి పార్టీ బలోపితం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.తండాలో వున్న సమస్యలను తండా వాసులను అడిగి తెలుసుకున్నా రు.బిజేపి అధికారంలోకి వస్తే మారుమూల గ్రామాలు, తండాలు మరింతగా అభివుంది చేందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బచ్చనగోని దేవే oదర్, ఎంపిటిసి ఆత్కురి స్వప్న రాములు, సత్తయ్య, జక్కర్తి బిక్షం, సామ నర్సింహ్మ,మెగావత్ రాజు, అంబోతు రాజు, శంకర్,రాజు, బాగ్య నాయక్, తదితరులు పాల్గోన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు


గాత్ తండాలో పశువులకు టీకాలు వేస్తున్న డాక్టరు నాగర్జునరెడ్డి

తిరుమలగిరి సాగర్ జనవరి 06, మనం న్యూస్ : తిరుమలగిరి మండల పరిధిలోని గాత్ తండ, తూటిపెట తండ, లక్ష్మీపురం తండల్లో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాదులు నివరణకు టీకాలు వేవారు. శనివారం తిరుమలగిరి పశు సంవర్దన శాఖ ఆద్వర్యంలో టీకాలు వేస్తున్నట్లు డాక్టరు నాగర్జునరెడ్డి తెలిపారు. ప్రతి 6నెలలకు ఒక్కసారి పశువులకు టీకాలను వేయించుకుంటే వ్యాదులు రాకుండా జాగ్రత తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ ఆఫీసర్ వెంకట నర్సు, చిట్టిపోలు శ్రీనివాస్, సిబ్బంది ఆంగోతు శంకర్ నాయక్, గామయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో దద్దనాల చెరువుకాలనీ పరిశీలన

హుజూర్‌నగర్, జనవరి6 మనం న్యూస్ : పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీ టలో శనివారం టీమాస్ ఆధ్వర్య ంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీమాస్ నాయకులు నాగారపు పాండు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి 18 సంవ త్సరాలు దాటినా కాలనీలో కనీస సౌకర్యాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందిం చాలని మౌలిక వసతులు కల్పించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో టీమాస్ బృందం నా యకులు పులిచింతల వెంకటరెడ్డి, ము లకల ఎల్లి సీతయ్య, శీతల రోషపతి, పల్లె వెంకట రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.


ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న టీమాస్ బృందం

ఆత్మ పరిశీలన చేసుకుంటే విజయం తథ్యం

జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి06, మనంన్యూస్ః చేస్తున్న పనిని విశ్లేషించుకొని అనుకూలంగా మార్చుకోవడం ద్వారా విజయాలను అందిపుచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ ఉద్బోదించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహి స్తున్న ప్రేరణ తరగతులలో భాగంగా శనివారం అభ్యర్థులకు ఏవిధంగా సంసిద్ధులు కావాలో సూచించారు. నేను కూడా సాధించగలను అని ఆలోచన విధానంలో అనుకూలంగా మార్పు తెచ్చుకొని ముందుకు వెళ్ళాలని తెలిపారు. ముందుగా తనపైన తనకు నమ్మకం ఏర్పడినప్పుడే ఏదైనా విజయం తమ పరం అవుతుందని పేర్కొన్నారు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇది అత్యంత అవసరమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక రచించుకొని ఏది ఎప్పుడు ఎంత సమయం కేటాయించి చదువుకోవాలో ఆలోచించుకొని ఆ విధంగా ముందుకు వెళ్ళాలన్నారు. తాను చదువుతున్నవిషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకుంటూ అవసరమైన మార్పులతో ముందుకు వెళ్ళాలని సూచించారు. పోటీ పరీక్షలలో సగం విషయ సంబంధ మరో సగం విశ్లేషన సంబంధ ప్రశ్నలు ఉంటాయన్నారు. ప్రతి కూల అంశాలను అనుకూలంగా మార్చుకొని మనస్సును తన లక్ష్యం వైపే కేంద్రీకరించడం ద్వారా ఫలితాలు సాధించడానికి వీలవుతుందన్నారు. చుట్టువున్న వాతావరణాన్ని మార్చుకోగలగాలని తెలిపారు. ఏ లక్ష్యమైనా చేరుకోవాలంటే 25 ఏండ్ల లోపు సాధిస్తే మిగతా జీవితాన్ని ఆనందంగా అనుభవించవచ్చని తెలిపారు. పోటీ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఇ. శ్రీధర్

పరీక్షలకు మనం ఏ భాషలో పరీక్ష రాస్తామో ఆ భాషపైనా అవగాహన, పట్టు ఉండాలన్నారు. పరీక్షకు హాజరైనప్పుడు ముందుగా ప్రశ్నలను చదివి బాగా అర్థం చేసుకొని ఏ సమాధానం రాయాలో జ్ఞప్తికి తెచ్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్న అబ్కారీ శాఖ సీఐ ఏడుకొండలు మాట్లాడుతూ ఈ తరగతులు ప్రారంభించినపుడు 150 మంది వచ్చారనీ, ప్రస్తుతం 755 మంది అభ్యర్థులు హాజరవుతున్నారనీ, మహబూబ్‌నగర్, అమ్రాబాద్, మద్దిమడుగు, తదితర ప్రాంతాల నుండి అభ్యర్థులు వస్తున్నారనీ వీరికి నిర్వహించిన పరీక్ష లలో 75 శాతంపైగా మార్కులు సాధించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో రాంమోహన్‌రావు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల చెక్కుల పంపిణీ




చెక్కులను పంపిణీ చేస్తున్న సర్పంచు పి. జయరాముడు, ఇఓఆర్డీ

అలంపూర్, జనవరి 06, మనం. న్యూస్ : పట్టణంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచు పి. జయరాముడు, ఇఓఆర్డీ రమణారావులు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, నిర్మించుకున్న మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని సూచించారు. దక్షిణ కాశీగా పేరొందిన అలంపూర్ పుణ్య క్షేత్రంలో పరిశుభ్రంగా కన్పించాలంటే ప్రజలందరూ ఇంటికి ఒక మరుగుదొడ్డి నిర్మించుకొని ఉపయోగించుకోవాలన్నారు. నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం రూ. 12వేలను అందజేస్తుందని తెలిపారు. మొదటి విడతగా 66 మందికి రూ. 6వేల చొప్పున చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. రాబోవారికి సంక్రాంతిలోపు చెక్కులు అందే విధంగా చూస్తామన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెత్త, డ్రెయినేజీ అధికంగా ఉన్న చోట గ్రామ పంచాయతీలో సమాచారం ఇస్తే సిబ్బంది తొలగిస్తారని తెలిపారు. న్యూప్లాట్స్‌లో వీధిలైట్లు వేయాలని ఆ కాలనీ ప్రజలు సర్పంచును కోరారు. కార్యక్రమంలో వార్డు మెంబర్ హరిబాబు, బిల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది రామాంజనేయులు, తిరుపాలు, రమేష్, మజీద్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

రసాభాసగా మారిన గ్రామ సభ

మక్తల్ రూరల్ జనవరి 6,మనం న్యూస్:మక్తల్ మండలంలోని కర్ని గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం నిర్వహించిన గ్రామ సభ రసాభాసగా మారింది. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో సర్పంచ్ రాఘవేందర్‌గౌడ్, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మిదేవిలు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం 2013లో ఎన్నికైన పడి నుంచి దాదాపు 60లక్షల రూపాయలను దుర్వినియోగం చేశారని తెలిపారు. అయిన కూడా ఇంత వరకు గ్రామంలో ఎ ఒక్క అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ఈ విషయంపై గ్రామస్తులు పంచాయతీ సెక్రటరీ లక్ష్మిదేవిని ఖర్చుల వివరాలు కోరగా తప్పుడు లెక్కలు చూపించారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై సర్పంచ్‌ను వివరణ కోరగా గత సర్పంచ్‌లు, యంపిటిసిలు చేసిన నిధుల దుర్వినియోగం బయట పడుతుందని నాపై బురదజల్లే ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కేవలం వాళ్ల రాజకీయ ఉనికి కోసమే ఈ గ్రామ సభను వాడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి శ్రీనివసాస్, ఎంపిటిసి రాధదత్తురామ్, గ్రామస్తులు, బాబుల్‌రెడ్డి,మల్లేష్‌రెడ్డి, లక్ష్మన్న , హన్మంతు, మైబు, శ్రీపాద, శాంతప్ప, మరియు వార్డ్ నెంబరులు తెదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో గ్రామ నాయకులు

వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఉపన్యాస పోటీలు



అలంపూర్, జనవరి 06, మనం. న్యూస్ : పట్టణంలోని శ్రీ వివేకానందయూత్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 'అవినీతి నిర్మూలనలో - పౌరులు, ప్రభుత్వం యొక్క పాత్ర' అంశంపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈ నెల 12న స్వామి వివేకానంద జయంతి నిర్వహణలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు వివేకానంద యూత్ అధ్యక్షులు సంజీవనాయుడు, కార్యదర్శి ముస్తఫాలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 27 మంది విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో మొదటి బహుమతి మాధవి, రెండో బహుమతి సుశీల, మూడో బహుమతి ఖదర్‌బాషలు గెలుపొందినట్లు వారు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బహుమతులు అందజేస్తామన్నారు. ఉపన్యాస పోటీల్లో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వెంకట్రామయ్యశెట్టి, గురుదేవ్ పాఠశాల కరస్పాండెంట్ కె. నందు, జూనియర్ కళాశాల లెక్చరర్ మహేందర్ గౌడ్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థులు వాక్ చాతుర్యంలో ప్రావీణ్యత పెంపొందించుకునేందుకు ఇలాంటి ఉపన్యాస పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యతోపాటు సమాజంలో ముందుకు సాగాలంటే వాక్ చాతుర్యం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో వివేకానందయూత్ కార్యదర్శి శ్రీను, గౌరవ అధ్యక్షులు హనుమంతరావు, సభ్యులు శివ, బుజ్జి, సురేష్, సర్వేశ్వరుడు, రమణ, కళాశాల లెక్చరర్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ సమావేశం

కోడేరు, జనవరి06, మనంన్యూస్ః మండల పరిధిలోని తీగల పల్లి గ్రామంలో గ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ నిరంజనమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఈ కమిటిని ఏర్పాటు చేసినప్పటి నుండి గ్రామంలో ఉన్న ప్రతి పిల్లవాడు చదువుకున్న విధంగా చూసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో బాలకార్మికులుగా ఉన్న పిల్లలను కూడా వారి కుటుంబాలతో మాట్లాడి బడిలో చేర్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాలలో బాల్యవివాహాలు జరగకుండా ఈ కమిటి నుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి వివాహాన్ని గ్రామ పంచాయితీలో నమోదుచేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ అర్జునయ్య ఆశవర్కర్ రాణి, ఉప సర్పంచ్ నర్సింహ్మా, యూత్‌మెంబర్ సురేష్, బాలల సంఘం లీడర్ శివకుమార్, శాంభవి, గ్రామస్తులు నిరంజన్, ఎస్వీకె సిబ్బంది విజయ, ప్రదీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

12న కబడ్డీ పోటీలు

కోడేరు, జనవరి06, మనంన్యూస్ః మండల కేంద్రంలోని కోడేరు యూత్ ఆధ్వర్యంలో ఏపిజే అబ్దుల్‌కలాం స్మారకార్థం తాలుకా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు కోడేరు యూత్ మెంబర్ పి.రవీందర్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సంక్రాంతి సంధర్భంగా ఈనెల 12, 13,14 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి కింద రూ.10 వేల, ద్వితీయ బహుమతి కింద రూ. 5వేలతో పాటు బెస్టు రైడర్, బెస్ట్ డిఫెండర్‌లకు షీల్డ్ అందిచనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు తమ జట్టును నమోదు చేసుకొనుటకు చివరి తేది ఈనెల 11వ రోజు సాయంత్రం 5 గం।। ల వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతి జట్టుకు ప్రవేశరుసుము రూ. 500 లు చెల్లించి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9100389862, 9640454645,9010946409నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

పండ్ల తోటలను పరిశీలించిన కెవికె శాస్త్ర వేత్తలు

బిజినేపల్లి, జనవరి06, మనంన్యూస్ః బిజినేపల్లి మండల పరిధిలోని మహదేవునిపేట, గంగారం గ్రామాలలోని మునగ, మామిడి, సపోట, నిమ్మ, కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మునగకు చెందిన పికెఎమ్‌-1 అనే రకానికి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతుల పొలాలను పరిశీలించడం జరిగిందన్నారు. అధిక దిగుబడి కోసం రైతులకు పలు సూచనలు చేశారు. పండ్ల తోటలలో ఆకుగూడు పురుగులను గమనించడం జరిగిందన్నారు. ఈ పురుగుల నివారణకోసం క్లోరోపైరిపాస్ ఒక లీటర్ నీటిలో ఒక మి.లీటర్ ఈ మందును కలిపి పిచికారి చేయా లని సూచించారు.సపోట పండులో ఈగ నివారణకు గానూ మాలి థియాన్ ఒక లీటర్ నీటిలో ఒక మి.లీటర్ మందును కలిపి పిచి కారి చేయాలన్నారు. కెవికె ఆధ్వర్యంలో ఉద్యాన శాస్త్రవేత తులసి రాం గంగారం గ్రామ రైతులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

నాగర్‌క ర్నూల్ రూరల్, జనవరి06, మనంన్యూస్ః జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఫంక్షన్ హాల్‌లో మున్నూరు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సంధ ర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు యువజన విభాగం ప్రచార కార్యదర్శి పాలమూరి శివ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలు అత్యంత ప్రధాన్యత ముగ్గులు వేసి గెలుపొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తేనెటీగల దాడి పలువురి గాయాలు

మక్తల్ జనవరి 6,మనం న్యూస్:చిన్నచింతకుంట మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో తేనెటీగలు దాడి చేశాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.శనివారం వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు బోజనాలు వండుతుండగా నర్సమ్మ అనే మహిళకు తేనెటీగలు దాడి చేయడంతో ఆమెను రక్షించడానికి ఎంపిటిసి గోపి, రైతు సమన్వయ కర్త మన్యంగౌడ్,మరో ఇద్దరు కాపాడడానికి వెళ్లగా వారికి కూడా స్వల్పంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన మహిళను జిల్లా ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు.

ప్రతి కూలాన్ని అనుకూలంగా మార్చుకొని ముందుకు వెళ్తే

పోటీ పరీక్షలలో విజయం తథ్యం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీదర్

నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీదర్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి6, మనంన్యూస్ః చేస్తున్న పనిని విశ్లేషించుకొని అనుకూలంగా మార్చుకోవడం ద్వారా విజయాలను అందిపుచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ ఉద్బోధించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ప్రేరణ తరగతులలో భాగంగా శనివారం అభ్యర్థులకు ఏవిధంగా సంసిద్ధులు కావాలో సూచించారు. నేను కూడా సాధించగలను అని ఆలోచన విధానంలో అనుకూలంగా మార్పు తెచ్చుకొని ముందుకు వెళ్ళాలని తెలిపారు. ముందుగా తనపైన తనకు నమ్మకం ఏర్పడినప్పుడే ఏదైనా విజయం తమ పరం అవుతుందని పేర్కొన్నారు ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఇది అత్యంత అవసరమన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక రచించుకొని ఏది ఎప్పుడు ఎంత సమయం కేటాయించి చదువుకోవాలో ఆలోచించుకొని ఆ విధంగా ముందుకు వెళ్ళాళన్నారు. తాను చదువుతున్నవిషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకుంటూ అవసరమైన మార్పులతో ముందుకు వెళ్ళాలని సూచించారు. పోటీ పరీక్షలలో సగం విషయ సంబంద మరో సగం విశ్లేషన సంబంధ ప్రశ్నలు ఉంటాయన్నారు. ప్రతి కూల అంశాలను అనుకూలంగా మార్చుకొని మనస్సును తన లక్ష్యం వైపే కేంద్రీకరించడం ద్వారా ఫలితాలు సాధించడానికి వీలవుతుందన్నారు. చుట్టువున్న వాతావరణాన్ని మార్చుకోగలగాలని తెలిపారు. ఏ లక్ష్యనైనా చేరుకోవాలంటే 25 ఏండ్ల లోపు సాధిస్తే మిగతా జీవితాన్ని ఆనందంగా అనుభవించవచ్చని తెలిపారు. పోటీ పరీక్షలకు మనం ఏ భాషలో పరీక్ష రాస్తామో ఆ భాషపైనా అవగాహన, పట్టు ఉండాలన్నారు. పరీక్షకు హజరైనప్పుడు ముందుగా ప్రశ్నలను చదివి బాగా అర్థం చేసుకొని ఏ సమాధానం రాయాలో జ్ఞప్తికి తెచ్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్న అబ్కారీ శాఖ సీఐ ఏడుకొండలు మాట్లాడుతూ ఈ తరగతులు ప్రారంభించినపుడు 150 మంది వచ్చారనీ, ప్రస్తుతం 755 మంది అభ్యర్థులు హజరవుతున్నారనీ, మహబూబ్‌నగర్, అమ్రాబాద్, మద్దిమడుగు, తదితర ప్రాంతాల నుండి అభ్యర్థులు వస్తున్నారనీ వీరికి నిర్వహించిన పరీక్ష లలో 75 శాతంపైగా మార్కులు సాధించారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో రాంమోహ్మన్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేంద్ర పాటిల్

28, 29, 30 తేదీలలో పల్స్ పోలియో

- రిపోర్టింగ్ సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సు
- ఎన్‌హెచ్‌ఎం అకౌంట్ రీవ్యూ సమావేశం



వనపర్తి మనం ప్రతినిధి, జనవరి6, మనంన్యూస్ః 28, 29, 30 తేదిలలో పల్స్ పోలీయో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌ఓ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని జిల్లా ఆసుపత్రిలో పల్స్ పోలియోపై సూపర్‌వైజర్లకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డాక్టర్ రాజేంద్రపాటిల్ అవగాహన కల్పించారు. 0-5 సంవత్సరాలల్లోపు పిల్లలకు ఈ పల్స్ పోలియో జిల్లాలోని ప్రతి స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈనెల 28న పల్స్ పోలీయో ఉంటుందని, 29, 30 తేదిలలో గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి పిల్లలకు పల్స్ పోలీయో వేస్తారని ఆయన తెలిపారు. ఒక్క సెంటర్ దగ్గర ఒక ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ టీచర్, విద్యావాలంటీర్, ఆశా కార్యకర్తలు ఉంటారని తెలిపారు. ఈనెల 27న జిల్లా కేంద్రంలో, మండల, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలని ఆయన తెలిపారు.

ఎన్‌హెచ్‌ఎం అకౌంట్ రీవ్యూ సమావేశం

నేషనల్ హెల్త్ మిషన్ అకౌంట్ రీవ్యూ సమావేశం శనివారం నాడు డిఎంఅండ్‌హెచ్ కార్యాలయంలో ఎఓ నాగరాజు ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్లకు, అకౌంట్ ఇంఛార్జీలకు సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్‌హెచ్‌ఎం ఫండ్స్ మంజూరైనటువంటి డబ్బును ఎలా వాడుతున్నారు, పీహెచ్‌సీలలో క్యాష్‌బుక్కు, లెడ్జర్‌లను ఏ విధంగా పరిశీలిస్తున్నారని తెలుసుకున్నారు. జననీ సురక్ష యోజన, జనన శిశు సంక్షేమ కార్యక్రమం లబ్ధిదారులకు సరిగ్గా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ జె.శ్రీనివాసులు, కొములయ్య, ఎంపీహెచ్‌ఇఓ జె.మద్దిలేటి, హెచ్‌ఇ బాలస్వామి, సూపర్‌వైజర్లు సంతోషమ్మ, సత్యమ్మ, మహేష్, ఓంప్రకాష్, సీనియర్ అసిస్టెంట్, అకౌంటెట్లు రఘు, రవి, శ్రీను, చంద్రయ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలను ప్రభుత్వం ఆదుకోవాలి



దొడ్డి ప్రవీణ్‌కుమార్

మహబూబ్‌నగర్, జనవరి 6, మనం న్యూస్: పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు చేనేత కార్మికుల ఆత్మహత్యలను అరికట్టడంతో పాటు చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని పద్మశాలీలను అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని పద్మశాలీ సంఘం రాష్ట్ర అద్యక్షులు గోసిక యాద గిరి పిలుపునిచ్చారు . శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలోఏర్పాటు చేసిన విలేక ర్ల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్మహత్యలు అరికట్టేందుకు కార్మికుల కష్టాలు తీర్చేందుకు రాజకీయంగా ఎదగాలని వారు కోరారు. పద్మశాలీలు చాలా వెనుకబడి ఉన్నారని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలోనే వెనుకబాటుతనం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా పద్మశాలీ కుల బందువులు అందరూ సంఘటితమై రాజ్యాధికారంవైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. పద్మశాలీలకు మంత్రులు,ఎమ్మెల్సీలు లేకపోవడం మూలంగానే వాళ్ల బతుకులు చితిలమై పోయాయని, నేడు రాజకీయంగా వారిని అనగదొక్కే ప్రయత్నం ప్రమాదం దాపరించిందని ఆయన అన్నారు. జిల్లాలో చేనేత కార్మికులకు వారికి స్థానికంగానే బట్టలు అమ్ముకునేందుకు అన్ని రకాల వసతులు రైల్వే స్టేషన్‌లో దేవాలయాల ప్రాంతాలలో కల్పించినట్లు అయితే వలసల నివారణ అరికట్టవచ్చని ఆయన అన్నారు.

పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా దొడ్డి ప్రవీణ్‌కుమార్ ఎన్నిక

పద్మశాలీ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా నూతన అద్యక్షునిగా దొడ్డి ప్రవీన్‌కుమార్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు గోసిక యాదగిరి తెలిపారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా టీడీ గుట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షునిగా ఇంజమూరి రవీందర్, సంయుక్త కార్యదర్శిగా మాకం మోహన్‌రావు, ప్రచార కార్యదర్శి చిక్క వెంకట్‌రాములును నియమించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి పులిరాజు, ఉపాధ్యక్షులు పబ్బతి రవి, సంఘం నాయకులు బాలు, జనరల్ సెక్రటరీ గంగి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



మృతున్ని పరామర్శిస్తున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

శ్రీరంగాపురం,జనవరి6,మనంన్యూస్ః శ్రీరంగాపురం మండల కేంద్రంలో శనివారం గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ ఎలక్ట్రీసీటి డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న కృష్ణయ్య(39) కరెంటు షాక్‌కు గురై మృతి చెందడంతో వారి కుటుంబానికి తీరనిలోటు జరిగిందని శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టీఆర్ఎస్ నాయకులు పృద్వీరాజ్, యం.డి జలీల్, మార్కెట్ డైరెక్టర్ పర్వతాలు, మార్కెట్ ఛైర్మన్ గౌనిబుచ్చారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కోదండరాంరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి యోగానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు కానివారిపై క్రిమినల్ కేసు నమోదు

- పాత్రికేయులు కానివారు వాహనాలపై ప్రెస్ రాసుకోరాదు
- జిల్లా ఎస్పీ అనురాధ



మహబూబ్‌నగర్, మనంన్యూస్ః పాత్రికేయులతో ఏమాత్రం సంబంధం లేని వారు విలేకరి పేరుతో వాహనాలు నడుపుతున్న తీరుపై పాత్రికేయులు చేసిన ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ సీరియస్‌గా పరిగణలోకి తీసుకున్నారు. ఈ విషయంపై పాత్రికేయులు కానివారిపై తమ వాహనాలపై ప్రెస్ అని రాసుకున్నచో అట్టి వాహనాలను సీజ్ చేయడమే కాక సంబంధిత వాహనదారునిపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుంది. అక్రిడేషన్‌కార్డు, సంబంధిత పత్రికా కార్యాలయ ఐడీ కార్డులు ఉన్నాయా , లేవా అని వాహన తనిఖీలు నిర్వహిస్తుంచబడునని ఆమె అన్నారు.